SIMULTANIOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54. సంచిక 171

విజయవాడ. శుక్రవారం 22-9-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు. 12 పైసలు

రాజా స్నో
అందమైన తేజస్సు నిచ్చును

కె. వీ. రావ్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

స్వాతంత్ర్యయోధుడు, నిష్కపటి, సహృదయుడు శ్రీ ఎ.సి.

రాష్ట్ర శాసనసభ జోహార్లు

సుబ్బారెడ్డి మృతికి సంతాప సూచకంగా సమావేశం మరునాటికి వాయిదా

('ఆంధ్రపత్రిక' పత్రినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 21:

జాతీయోద్యమంలో, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర వహించిన, నిష్కళంక దేశభక్తుడు, ఉదాత్త భావాలు గల రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటించిన తరువాత, సంతాపసూచకంగా రాష్ట్ర శాసన సభ నేడు ఎట్టి కార్యక్రమాన్ని నిర్వహించకుండానే రేపటికి వాయిదా పడింది.

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ ఆయన కుటుంబానికి సమతి ఆందజేస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది

శ్రీ సుబ్బారెడ్డి ఆత్మకు సర్వేశ్వరుడు శాంతి సంపాదించుగాక అని సభ్యులంతా రెండు నిముషాలు మౌనంగా నిలబడి ప్రార్థన చేశారు.

శ్రీ సుబ్బారెడ్డిని గూర్చి వ్యవసాయమంత్రి, సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ ఆయన మరణానికి తమ హృదయపూర్వక సంతాపాన్ని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలియ చేశారు.

శ్రీ సుబ్బారెడ్డి మరణానికి సంతాపాన్ని వెల్లడించే తీర్మానాన్ని ప్రవేశపెడుతూ వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప పేరు ప్రతిష్ఠలు సంపాదించిన వ్యక్తిగా శ్రీ సుబ్బారెడ్డికి జోహార్లు అర్పించారు. మన శాసన సభలో ఉండే సభ్యులకే గాక ప్రజలందరికీ కూడా శ్రీ సుబ్బారెడ్డి ఎంతో ఆప్తులుగా ఉండేవారు. అఖిల భారత నాయకులతో కూడా రాష్ట్ర సమస్యలు చర్చించినప్పుడు ఎంతో పొందికతో వ్యవహరించి అందరి గౌరవాన్ని చూరగొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి అత్యంత మిత్రుడు.

రాజకీయాలలో ఉన్నప్పుడు అభిప్రాయ భేదాలు వాయనులలో రావడం సహజం. అయితే అప్పులు అప్పులుగా, వ్యక్తులను వ్యక్తులుగా శ్రీ సుబ్బారెడ్డి ఎప్పుడూ గౌరవించేవారు ఆయనతో పరిచయం వారుకూడా ఆయనను గూర్చి ఎప్పుడూ మంచిగానే మాట్లాడుకునేవారు

స్వాతంత్ర్య సమరంలో ప్రధాన పాత్ర వహించారు గుండె నిబ్బరం ఆత్మ విశ్వాసం, సహనం గల నాయకుడు. అవసరం వచ్చినప్పుడు ఉంకా యిరువది సంవత్సరాల వరకు గట్టి నాయకుడు శ్రీ సుబ్బారెడ్డి అలాంటి నాయకుని కోల్పోవటం ఆంధ్రప్రదేశ్ దురదృష్టం, ఆయన మరణానికి బాధపడని మనిషి లేడని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, శ్రీ తిమ్మారెడ్డియితర సభ్యులు వెల్లడించిన భావాలతో ఏకీభవిస్తూ ఇలాఅన్నారు: ఆయన మృతి వార్త విని చాలా బాధపడ్డాను. నా మాదిరిగానే రాష్ట్ర ప్రజలు కూడా వారి మృతికి ఎంతో బాధపడి ఉంటారు. 26ఏండ్ల క్రితం బళ్లారి జైలులో నాలుగు మాసాల పాటు వారి సాన్నిహిత్యం కలిగింది. దానివల్ల మైత్రి ఏర్పడింది. నాకెంతో సన్నిహితులు, బంధువులు ఉన్నారు. నిజంగా చెబితే ఆయన ఆత్మబంధువుగా దగ్గరి స్నేహితుడుగా ప్రవర్తిస్తుండేవారు. కల్లాకపటం లేనివాడు. క్రోధం, ద్వేషం, ఈర్ష్య, అసూయ లేవు. ఒక్కొక్కప్పుడు మాట కటువుగా ఉన్నా హృదయం మెత్తనిదే. దయా దాక్షిణ్యపరుడు ఎవరు ఆశ్రయించినా ఏదో విధంగా సహాయం చేసి పంపేవారు.

బహుశా మన రాష్ట్ర నాయకులలో ప్రజానీక మందు యింతగా ప్రజల ప్రేమ భక్తి, గౌరవాలు చూరగొన్నవారు ఇంకొకరు లేరంటే అతిశయోక్తిగాదు. ఆయనకు దయార్ద్రభావం హుందాతనం ఉండేవి. జీవితాంతం దేశానికి చేయగలిగినది చేశారు. స్వార్థరహితమైన సేవ చేశారు. ఆయనలో ఆకర్షణీయమైన గుణాలు ఉండేవి. ఆయన వెళ్లడ ఉంటే అక్కడ పదిమంది చేరేవారు. అందువల్ల ఆయన శాసన సభ జరిగే రోజులలో సభలోనే ఉండాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశేవారు. శ్రీ సుబ్బారెడ్డి మహనీయుడు. ధన్యుడు. జన్మకు సార్థకం చేసుకొన్నవాడు. పుట్టినవాడు గిట్టక తప్పదు. విధి బలీయమైంది. షష్టి పూర్తి చేసుకుని దేశం కొరకు పాటుపడినవాడు. అతని ఆత్మకు శాంతి కలుగుగాక అని సభాపతి అన్నారు.

శ్రీ రత్న సభాపతి (డెమొక్రాటిక్ ఫ్రంట్): విన్న సాయంత్రం ఆరు గంటలకు ఈ పిడుగు వంటి వార్త తెలిసింది. ఆంధ్రప్రదేశ్ అగ్రనాయకులలో శ్రీ సుబ్బారెడ్డి ఒకరు. ఆయన జీవితాన్ని పద్యంలోకన చేస్తే అది ఎంత చిత్రమైనదో తెలుస్తుంది. జాతీయోద్యమంలో పాల్గొని భూస్వామ్య వర్గాలలో పేద ప్రజల తరపున తీవ్ర పోరాటాన్ని పలిపి వారి అభిమానాన్ని చూరగొన్న నాయకుడు. వ్యక్తిగతంగా వారితో నాకు చాలా సన్నిహిత సంబంధం ఉన్నది. మద్రాసుకు చికిత్స నిమిత్తంవెళ్లేముందు చివరసారిగా నేను కలిసినప్పుడుఆయన అన్న మాటలు యిప్పుడు నాకు జ్ఞప్తికి వస్తున్నవి. "ఆరోగ్యం కాపాడుకొనే నిమిత్తం నేను మద్రాసు వెడుతున్నాను. అయితే నా వ్యాధి స్వరూపం ఇంత వరకు ఏ డాక్టర్ కూడ నిర్ణయించలేక పోతున్నాడు. మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి వస్తానన్న నమ్మకం నాకు కలగటం లేదు" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నప్పుడు నాకు ఎంతో బాధకలిగింది. ఆంధ్రదేశంలో ఆయన లాంటి నిష్కపట నిర్మల హృదయం గల నాయకు.. అరుదుగా కన్పిస్తున్నారు. ఆయన మరణం వల్ల రాష్ట్ర రాజకీయాలలో తీరని వెలితి ఏర్పడింది.

ప్రతిభగల పరిపాలకుడు

శ్రీ వర్ల రామయ్య (సిపిఐ కమ్యూనిస్టు పక్ష నాయకుడు): గత 35 సంవత్సరాలుగా శ్రీ సుబ్బారెడ్డితో నాకు సన్నిహిత సంబంధం ఉంది. సభలో మంత్రిగా శ్రీ సుబ్బారెడ్డి అందరు సభ్యులతో ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులతో మంచి సంబంధాలు పెట్టుకునేవారు. ప్రతిభ గల పరిపాలకుడుగా పేరుగడించారు. ఆయన మరణం దేశానికి రాష్ట్రానికికాకుండా నెల్లూరు జిల్లాకు ముఖ్యంగా తీరని లోటు కలిగించింది. మనిషి ఎంత ఆజానుబాహుడో అంత సహనం కలవాడు. సామాన్య మానవునికి కూడా అందుబాటులో ఉండి వారి ప్రేమను చూరగొన్న వ్యక్తి.

శ్రీ టి. నాగిరెడ్డి (అతివాద కమ్యూనిస్టు పక్ష నాయకుడు): ఒకవైపు తుపాన్ వస్తున్నా లెక్కచేయకుండా దాని మధ్యన నిలబడి చలించకుండా దానిని ఎదుర్కొన్న వ్యక్తులంటే నాకు ఎక్కువ ఇష్టం. గౌరవం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అట్లాంటివారు అన్నసత్యం అనేక తడలు నిరూపించబడింది. ఆయన జీవితమే ఒక సంగ్రామంగా సాగింది. ఎన్నో దశాలయిన తుఫానులకు ఎదురొడ్డి ధైర్యంతో నిలబడ్డారు.

మనిషి నిర్మొహమాటి. దాపరికం లేకుండా ఉన్నది ఉన్నట్లుగా అన్ని విషయాలు బయట పెట్టేవారు. ఎవరిని గూర్చి ఎప్పుడయినా వ్యతిరేకంగా మాట్లాడినా, తిరిగి అదే వ్యక్తులతో సన్నిహితంగా ఉండగలిగే విశాల హృదయం ఆయనకు ఉండేది. ఆంధ్ర రాజకీయాలలో ఒక ముఖ్యమైన వ్యక్తి రాలిపోయాడు. తనచుట్టూ ఉన్న వ్యక్తులను ఎప్పుడూ ఆనందంతో ముంచివేసి చుట్టుకుగా వారితో సంభాషణ చేస్తూ ఉండేవారు. అలాంటి వ్యక్తి పోవడం రాష్ట్రానికి ఎవరేని లోటు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (పి. డి. పి. నాయకుడు) ఆయనస్నేహితంగా తన చుట్టూరా ఉన్న వారిని తన వైపుకు ఆకర్షించుకునే స్వభావం శ్రీ సుబ్బారెడ్డిలో ఉండేది. పట్టుదలతో తాను చేయాలనుకున్న పనులను చేయగల శక్తిగల. నిష్కళంక మైన వ్యక్తి. జాతీయోద్యమంలో పాల్గొన్న నాయకులు. ఒక రొక్కరూ మనను విడిచి పోతున్నారు. అతరంవారు అంతాఇట్లాపోతుంటే అసలు ముందు ముందు పట్టుదల గల నాయకత్వం కొరవడుతున్నదా అన్న అనుమానం కలుగుతున్నది.

శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి (కాంగ్రెసు), శ్రీ ఎ. సి. గ్రామాభ్యుదయానికి కంకణం కట్టుకొనిన వారని అన్నారు. శ్రీ కోన ప్రభాకరరావు (కాంగ్రెసు) ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య పరిషత్ రాకి తోడ్పడాలిగాని, నిబంధనలు రాష్ట్రాభివృద్ధికి అడ్డురాకూడదని వాదించిన వ్యక్తి శ్రీ సుబ్బారెడ్డి అని అన్నారు.

శ్రీ సి హెచ్. మల్లికార్జున (కాంగ్రెసు) పేదల అభివృద్ధికొరకు కృషిచేసి జనబాంధవుడుగా శ్రీ ఎ. సి. ప్రజల అభిమానాలు పొందారని అన్నారు.

శ్రీ టి. నాగేశ్వరరావు (కాంగ్రెసు), శ్రీ ఎ. సి. తుపానువంటి వ్యక్తి అనీ, ప్రజాహృదయాన్ని బాగా చూరగొన్నవారనీ అన్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (కాంగ్రెసు), యువకులను ఉత్తేజితులను చేస్తూ, యువతరానికి ఆదర్శపురుషుడుగా శ్రీ ఎ. సి. నిలిచారని అన్నారు.

నిష్కపటి

శ్రీ నూకల రామచంద్రారెడ్డి (కాం): విషయాలను ఎప్పుడు దాచి పెట్టమని ఎవరైనా అభ్యర్థించినా అది తనవల్లకాదని దాచి పెట్టుకోకుండా అందరికీ చెప్పేవాడు. నిష్కప

(మిగతా 4 వ పేజీలో)

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో విద్యార్థుల ఆందోళన

జమ్మూ, సెప్టెంబరు 21: పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో విద్యార్థుల అశాంతిని గురించిన వార్తలు యుద్ధ విరమణ రేఖదాటి భద్రతకు చేరుతున్నవి. జమ్మూ-కాశ్మీర్ జాతీయ విద్యార్థుల సమాఖ్య అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సహా అరుగురు విద్యార్థి నాయకులను ఇటీవల భద్రతాచట్టం కింద అరెస్టు చేసి పశ్చిమ పాకిస్తాన్‌కు తరలించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ హమీద్‌ఖాన్‌కు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి అభ్యర్థిని నిలబెట్టాలని విద్యార్థుల సమాఖ్య నిశ్చయించిందని, దరిమిలా హమీద్ ఖాన్ ఈ అరెస్టులు చేయించారని విద్యార్థులు పేర్కొన్నారు.

విద్యార్థులు ఇటీవల హమీద్‌ఖాన్ విర్మాణానికి వచ్చినప్పుడు పల్లబెండాలలో ప్రదర్శనలు జరిపారని, ఆయన రాజీనామా చేయాలని నినాదాలు చేశారని తెలుస్తున్నది.

నాథూలా వద్ద భారత సైనికులు, చైనీయులు

భారత్‌లో సమైక్యం

ఇదివరకటికంటే హెచ్చు: ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

కొలంబో, సెప్టెంబరు 21: భరతదేశం నేడు గతంలోకంటే సుసంఘటితంగా వుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ప్రకటించారు.

సింహళంలో నాలుగు రోజుల పర్యటన అనంతరం స్వదేశానికి తిరిగి వెళ్లేముందు శ్రీమతి గాంధి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

స్వర్గీయ ప్రధాని నెహ్రూ మృతి చెందడంతోను, గత ఎన్నికలలో కాంగ్రెస్ అపజయాలు పొందడంతోను భారత్‌లో అనైక్యత పొడుకొన్నదని భావించవచ్చునా అని సింహళ విలేఖరి ఒకరు అడిగారు.

శ్రీమతి గాంధి ఈ విషయాన్ని గట్టిగా తిరస్కరిస్తూ, భరతగతంలోకంటే సుసంఘటితంగా వున్నదన్నారు.

డి. ఎం. కె. సింహళానికి ముప్పుగా వుందన్న విషయాన్ని కూడా ఆమె ఖండించారు.

—:o:—

కటానియా, సెప్టెంబర్ 21: క్రాడ స్టయన్ మందుగుండు ఫ్యాక్టరీ ఒకటి ప్రేలి నిప్పు అక్కడి అగ్నికి ఆహుతి అయిన సంఘటనలో ఆరుగురు మరణించారు.

భారత్-చైనా వివాద పరిష్కారానికి కృషి

కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై: భారత, శ్రీలంక ప్రధానుల ప్రకటన

కొలంబో, సెప్టెంబర్ 21:

అన్ని అంతర్జాతీయ సమస్యలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని, భారత్-చైనా వివాదానికి సంబంధించిన కొలంబో ప్రతిపాదనలు, భారత్-పాక్ వివాదానికి చెందిన తాష్కెంట్ ఒప్పందం సూత్రబద్ధంగాను ఆదరణరీత్యాను అమలు జరుగుతాయన్న ఆశాభావం తమకు కలదని భారత, శ్రీలంక ప్రధానులు నేడిక్కడ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శ్రీలంక ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకేలు వివిధ అంతర్జాతీయ సమస్యలపై నేడు నాలుగు గంటలపాటు చర్చించిన తర్వాత పై సంయుక్త ప్రకటన వెలువడింది. శ్రీమతి ఇందిరాగాంధి తన నాలుగురోజుల పర్యటన ముగించుకుని నేటి సాయంత్రం అయిదు గంటలకు స్వదేశానికి తిరిగివెళ్ళారు.

రెండు దేశాల ప్రధానులు చేసిన సంయుక్త ప్రకటనలో కొలంబో ప్రతిపాదనలను, తాష్కెంట్ ఒప్పందాన్ని పర్యటనం ప్రస్తావించి వాటికి వీరు ప్రాధాన్యం ఇచ్చినట్లు దుష్ప్రచారశీలురు గమనిస్తున్నారు.

రెండు దేశాలమధ్య సహకారం పెంపొందించుకోవాలని, స్నేహసంబంధాలను పటిష్టం చేసుకోవాలని రెండు దేశాల అధికారులు ఒకవారం ఢిల్లీలోనూ, మరోసారి కొలంబోలోను అప్పుడప్పుడు సమావేశాలు జరుపుతూ, ఉభయ

(మిగతా 3 వ పేజీలో)

మరి 3 లక్షల అమెరికా గోధుమలు భారత్‌చే కొనుగోలుకు వాషింగ్టన్ అనుమతి

వాషింగ్టన్, సెప్టెంబర్ 21: సెప్టెంబర్ 26 నుంచి వచ్చే జనవరి నెలాఖరు మధ్య కాలంలో రవాణా అయే విధంగా 3 79 700 మెట్రిక్ టన్నుల అమెరికన్ గోధుమల కొనుగోలుకు అమెరికా వ్యవసాయ శాఖ నిన్న భారత్‌కు అనుమతి ఇచ్చింది.

సెప్టెంబరు 12 వతేదీన 9 లక్షల టన్నుల అమెరికన్ గోధుమల కొనుగోలుకు అవకాశం కల్పిస్తూ కుదిరిన శాంతికోసం సహకారం ఒప్పందం ప్రకారం కొరవ వున్న గోధుమల కొనుగోలుకు ఇప్పుడు అనుమతి లభించింది. ఒప్పందంపై సంతకం జరగడానికి ముందు భారత్ 2 3 లక్ష టన్నులు కొనుగోలు చేసింది. 33 0 0 టన్నుల కొనుగోలుకు ఈ నెలారంభంలో అమెరికా అనుమతి జారీ చేసింది.

ధరల అదుపునకు దీర్ఘకాలిక విధానం

రిజర్వుబ్యాంకు డైరక్టర్ల నివేదిక సూచన: ఆర్థిక పటిష్ఠతకు చర్యలనుగురించి వివరణ

బొంబాయి సెప్టెంబర్ 21

ధరలు ఆదాయాలు, ఉత్పత్తి ఖర్చులపై దీర్ఘకాలిక విధానాన్ని రూపొందించవలసి వున్నదని రిజర్వుబ్యాంకు డైరక్టర్ల బోర్డు వార్షిక నివేదికలో సూచించింది.

దీనికి గల ప్రస్తుత సంవత్సరం ఉత్పత్తి, ఆదాయాలు ప్రాతిపదికగా తీసుకొనరాదనని సూచించింది. జూన్30 వ తేదీతో అంతమయ్యే సంవత్సరానికి నివేదిక నేడిక్కడ విడుదల చేయబడింది. లోటుబడ్జెట్ విధానాన్ని తొలగించేందుకు అనుసరిస్తున్న బడ్జెటరీ విధానం ద్వారా ఆర్థిక విధానం నిర్ణీత రంగాలలో ద్రవ్యోల్బణాన్ని తగ్గించేదిగా వుండగలదని పేర్కొన్నది.

పెక్కు సంవత్సరాలుగా అంతరంగికంగాను, వైదేశికంగాను మన ఆర్థిక వ్యవస్థ తీవ్ర అసమానతలకు గురిఅవుతున్నదని ఈ నివేదిక వివరించింది. కొన్ని సంవత్సరాల పాటు తీవ్రంగా కృషిచేసినప్పుడు మాత్రమే వీటిని సరిదిద్దగలమని తెలిపింది.

మౌలిక సమస్య ఆర్థికవ్యవస్థలో స్థిరత్వాన్ని పునరుద్ధరించడమేకాదని, దేశీయపెట్టుబడులు ఎనుమతులపై తీవ్రకృషి ద్వారా ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతను పాదించవలసివున్నదని, అందువల్ల రక్షణాసరాలుతీర్చేందుకుగాను ఆర్థిక, ద్రవ్య, పెట్టుబడి విధానాలను రూపొందించేటప్పుడు, సక్రమమైన, సమగ్రమైన ఆర్థికాభివృద్ధి వాతావరణాన్ని కల్పించేందుకు దీర్ఘకాలిక లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొనవలసి వున్నదని నివేదిక వివరించింది.

ధరలు విపరీతంగా పెరిగిపోతున్న కారణంగా, ధరల స్థిరీకరణను సాధించడానికి మార్గాలనుగురించి చెంటనే కేంద్రీకరించవలసి వున్నదనీ జీవన వ్యయంలో చేరే కొన్ని ప్రధాన వస్తువుల ధరలు తగ్గించుటకు కూడా కృషి జరియాలని సూచించింది.

పాక్షికంగా సన్నయిల వైపు, పాక్షికంగా అసమరాల వైపు దృష్టిని పంచి ఈ సమస్యను పరిష్కరించవలసి వున్నదని ఈ నివేదిక పేర్కొంటూ, వచ్చే సంవత్సరానికి అవసరాలు, సన్నయిల మధ్య అసమానత్వం కొంత తగ్గగలదన్న అభిప్రాయం వ్యక్తంచేసింది.

పారిశ్రామికోత్పత్తి పెంచి ధరల తగ్గింపుకు తోడ్పడాలని పరిశ్రమలకు విజ్ఞప్తి చేసింది.

వ్యవసాయోత్పత్తి అదాయం పెరుగుదల ధరలు ఆదాయాలు ఖర్చులపై దీర్ఘకాలిక విధానాన్ని రూపొందించడానికి మంచి ప్రాతిపదిక కాగలదని పేర్కొన్నది. ఈ సందర్భంలో ఆహారధాన్యాలు ఇతర వ్యవసాయ వస్తువుల ధరల పాత్ర క్లిష్టమైనదని ఈ ధరలు బాగా పడిపోకుండా ఒకవైపు చర్యలు తీసుకోవటం, మరొకవైపు ధరలు పెరగకుండా కూడా చర్యలు తీసుకొనవున్నవి పేర్కొన్నది. ఈ రంగంలో తక్షణ పరిణామ అవసరాలు తీరడానికి, దీర్ఘకాలానికి అవసరాలు నిల్వలు సేకరణ దృష్టిలో సమర్థమైన ప్రోక్యూర్‌మెంట్ పద్ధతులకి ఆహార విధానంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది

పారిశ్రామిక రంగంలో ప్రస్తుతమాంద్యం ఒక సవాలుగా పరిణమించిందని, ధరలను తగ్గించి, మార్కెట్‌ను ముఖ్యంగా ఎగుమతి మార్కెట్ విస్తరించేయడం ద్వారా సవాలును ఎదుర్కొనవలసి వివరించింది.

"సింహపురి సింహం మనకిక లేరు"

స్మశానవాటికలో జరిగిన సంతాప సభలో ముఖ్యమంత్రి ప్రభృతుల జోహారు

నెల్లూరు, సెప్టెంబర్ 21:

"30 సంవత్సరాలుగా సింహపురి సింహంలా గర్జించిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మనకిక లేరు" అని అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు నెల్లూరు స్మశానవాటికలో జరిగిన సంతాపసభలో ఆవేదన వ్యక్తపరచారు.

శ్రీ ఎ. సి. కి ప్రజలలోగల సలుకుబడికి, ఆదరానికి అంత్యక్రియలకు హాజరైన ప్రజా సమూహం తార్కాణమని ఆయన అన్నారు.

"ఆయన మనిషి ఎంత ఎత్తో, ఆయన హృదయం కూడా అంత ఎత్తైనది" అని ముఖ్యమంత్రి తెల్పారు.

శ్రీ సుబ్బారెడ్డి భౌతికకాయం పూరేగింపు సాయంత్రం 6—30 లకు పెన్నానది ఒడ్డున గల శ్మశానవాటికకు చేరింది.

లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర హోంమంత్రి శ్రీ రఘునాథరెడ్డి, స్థానిక సంస్థల మంత్రి శ్రీ చెంచురామానాయుడు ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రజా నాయకుడు కన్నుమూశారు. ప్రభుత్వ మర్యాదలతో అంత్యక్రియాణం చేస్తున్నారు. 30 సంవత్సరాలుగా సింహపురి సింహంలా గర్జించిన శ్రీ ఎ. సి. మనకికలేరు. ఆయన ప్రజల మనస్సు చూరగొని ప్రజారంజన పొందారు. ఒక్కొక్కసారి కటువుగాఉన్నా, మెత్తని హృదయంకలవారు. మనిషి ఎంత ఎత్తో, ఆయన హృదయం కూడా అంత ఎత్తైనది.

ఆయనతో నాకు 30 సంవత్సరాలుపైగా పరిచయం వుంది. ఆయన సుద్రాసు కళాశాలలో చదువుతున్నప్పుడు కూడా ప్రజలను ఆకర్షించిన వ్యక్తి. చదువులో కొంచెం చురుకుగా లేకపోయినా ప్రజాసేయస్సుకు సేవకు ముందు కురికేవారు.

నెల్లూరు పట్టణానికి, జిల్లాకు, రాష్ట్రానికి ఎంతో సేవచేశారు. ప్రజల సానుభూతి, ఆదరం, సిరుకూటంగా సంపాదించారు. ప్రజారంగంలో పనిచేసే నాయకులు ప్రజల ఆదరణ, సానుభూతికంటే కోరదగింది ఏమీలేదు. నేడు ఆయన అంతిమయాత్రలో, పట్టణమంతా నిండిపోయినజనాన్ని చూడగా ఆయనకు ప్రజలలో గౌరవాదరాలు ఎంతప్రగాఢంగా ఉన్నవో తేటతెల్లమైంది. ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనేవారికి ప్రజల సానుభూతి అదరణ వారు బ్రతికి ఉన్నా చనిపోయినా ఒకటిగా ఉంటుందనడానికి ఈయన జీవితమే తార్కాణం.

ఇంకొంచెం సేపట్లో ఈ బహుజన జీవితం కూడా అంతరించిపోతుంది. కాని ఎ. సి. సుబ్బారెడ్డి చేసిన సేవ, ఆయన పేరు శాశ్వతంగా నిల్చి ఉంటాయి. వారి కుటుంబానికి నా సానుభూతి. వారి ఆత్మకు శాంతి కోరుతున్నాను. ఆయన భార్య, పిల్లలు ధైర్యంతో, కార్యకలాపాలను కొనసాగించుకోవాలని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ పెద్ద ప్రజా నాయకుడు

(మిగతా 3 వ పేజీలో)

ప్రభుత్వ లాంఛనాలతో స్వర్గీయ ఎ.సి. భౌతిక కాయానికి అంత్యక్రియలు

స్మశానవాటిలో లక్షమందికి పైగా ప్రజల బాష్పాంజలి దారిపొడవునా ఊరేగింపుపై పుష్పవృష్టి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) నెల్లూరు, సెప్టెంబర్ 21:

ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖా మంత్రి స్వర్గీయ ఏ. సి. సుబ్బారెడ్డి భౌతికకాయానికి ఈ సాయంత్రం పట్టణ శివార్లలో పెన్నానది ఒడ్డున ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

లక్షమందికిపైగా జనం అక్కడకు వచ్చి తమ నాయకునకు శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ సుబ్బారెడ్డి పెద్దకుమారుడు శ్రీ పెద్ద వెంకటసుబ్బారెడ్డి చితికి నిప్పు అంటించారు. పోలీసులు అంతిమగీతం ఆలపించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి అంతకుముందు ఎ. సి. భవుతికదేహంమీద పూలహారాలు ఉంచారు. గవర్నర్, తదితరుల తరపున కూడా పూలహారాలు ఉంచబడినవి.

ఎ. సి. భవుతికకాయాన్ని పూరేగింపుగా స్మశానానికి తీసుకువచ్చారు. పూరేగింపు అక్కడకు చేరడానికి మూడు గంటలు పట్టింది.

ఊరేగింపు

నెల్లూరు, సెప్టెంబర్ 21—రాహుకాలం ముగియగానే 3 గంటలకు శ్రీ ఎ. సి. భౌతికకాయం అలంకరించిన శకటంపై పోలీసు మర్యాదలతో ఉంచబడింది. ఉదయం 7 నుంచి ఇప్పటివరకు దాదాపు లక్ష మంది శ్రీ ఎ. సి. భౌతికకాయాన్ని దర్శించారు.

వేణుగోపాలస్వామి ఆలయంనుంచి, రంగనాథ ఆలయంనుంచి వచ్చిన పీఠాంబరాలతో, త్రివర్ణ పతాకాలతో భౌతిక కాయాన్ని కప్పారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, గవర్నరు తరపున, ప్రభుత్వం తరపున కలెక్టరు శ్రీ మురళీధరరావు పూలమాలలను ఉంచారు. శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, రఘునాథరెడ్డి, చెంచు రామానాయుడు, పోలీసు సూపరింటెండెంటు విజయ రామారావు, 90 ఏళ్ళ వృద్ధులు, ప్రముఖ కాంగ్రెసు నాయకులు అయిన శ్రీ కడప కోటిరెడ్డి, వారి సతిమణి రామసుబ్బమ్మ పూలమాలలు ఉంచారు. పూరేగింపు జిల్లా

(మిగతా 3వ పేజీలో)



సూయజ్ రంగంలో ఇజ్రేలీ కాల్పులు

కైరో, సెప్టెంబర్ 21: సూయజ్‌కాల్వకు దక్షిణ కొనమున్న సగిరాలపై నిన్న రెండు పర్యాయాలు ఇజ్రేలీ దళాలు తుపాకీగుండ్ల వర్షం కురిపించి 4 గుర్ని చంపడం, 14 మందిని గాయపర్చడం జరిగిందని ఈజిప్టు ప్రకటించింది.

గత రాత్రి (గ్రీన్విచ్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం) సూయజ్ రంగంపై ఇజ్రేలీ దళాలు కాల్పులు జరిపి, ముగ్గురు యూజిప్షియన్‌లను చంపి వేశారని నాలుగు గ్రామాలు దెబ్బతిన్నాయని పేర్కొనబడ్డది. అంతకు పూర్వం ఇజ్రేలీల కాల్పుల ఫలితంగా ఒక పౌర అధికారి మరణించాడు. అయితే టాఫిన్ రేవు దగ్గర ఇజ్రేలీ సైనికదళాల నాకంపై ఈజిప్టు కాల్పులు చేసినవన్న ఆరోపణను ఈజిప్టు సైనిక ప్రతినిధి ఖండించారు. ఇదేవార్తను ఇజ్రేలీ రేడియో కూడా ప్రసారం చేసింది.

తొలిదపా సూయజ్ రంగంలో ఇజ్రేలీల కాల్పులు చేసినప్పుడు ఒక పౌర అధికారి మరణం 4 గురు క్షతగాత్రులు కావడం సంభవించాయి.

అదృష్ట జీవితమున్నదా ?

తెలుసుకొనేరుపేస్టుకార్డు పైఒకవండు పేరు ముహూరువయస్సు,కార్డు వ్రాసి పెట్టెకు పూర్తి పేరుఅడ్రసుతో వ్రాసివంపండి. కేరళ జ్యోతిష శాస్త్ర ప్రకారము వ్యాపారం,ఉద్యోగం, వ్యవహారములు, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరి, ఆదృష్ట మడియలు, దూర యాత్రలు వగైరా వివరములు 12 నెలలకు కట్టప్రముగా వ్రాసారు. 2—75కు వి.పి.లేదు ఇడును వంశపారంపర్యముగా ప్రఖ్యాతిచెందిన ఎం. పరీక్ష్ జ్యోతిషి, 2వతె_ను. పాత్రూనివారితోట, గుంటూరు.1.[ఆం.ప్ర]

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

మూత్రప్రశ్నలవహించిన డాగ్ నాష్టా ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగా పోగొట్టుటలో 1925 సం.నుండి ప్రఖ్యాతి వహించి యున్నది మూడురోజులు వాడినంతనే మచ్చల తేలుపుదనం, కొన్ని రోజుల్లోనే మచ్చలంగ నాశనంచేయు శక్తిగలది. ఉచితంగ ఒక పాకెట్ మందు ఇవ్వబడును. నకలీమానివేసుకోకండి.

Nath Ayurved Bhavan (55
P.O Katri Sarai Gaya)

శుభ వార్త

పెద్దలకు,చిన్నలకు,గ్రహబాధలతొలిగినిర్వత్తుభ ముములగుటగమేయు,తాబీ 10రూ.లు. మీ కుండి ఎడమచేతులపోటోపంపినశాస్త్ర ప్రకారంసామ ద్రికముగెలువుటకు10రూ.లు M.O.నేదు వలెను ఎ కె ప్రసాదరావు, వడ్డివారిపేన, పాలెట్టుపీధి,శ్రీకాకుళం(P.O&DT)A.P

డిస్ట్రిబ్యూటర్ల నియామకం

ఆంటి బయోటిక్స్‌తో సహా అనేక రకము శైవ ఫార్మాస్యూటికల్స్ తయారుచేయు ఒక ప్రముఖ సంస్థ, ఆంధ్ర రాష్ట్రము పందు డిస్ట్రిబ్యూటర్లను నియమించు టకై మంచి వ్యాపారంచేయుమన్న పేరుగల ఫరములనుండి దరఖాస్తులు కోరబడుచు న్నవి ఇప్పటికే కొన్ని ఫార్మస్యూటికల్ కంపెనీలను నిర్వహించుచున్నవో,ఆసంస్థల పేర్లు, ఫరముయొక్క స్థిరత్వ వివరాలు బ్యాంక్ రిఫరెన్సులతో దరఖాస్తు చేయగోరి డమ్మనది బాక్సు నెం. 3114, c/o ఆంధ్రపత్రిక, మద్రాసు—1.

విశాఖపటణం పోర్టుట్రస్ట్
టెండరు నోటీసు

భుకుల్లి విట్టనుండి పారలల్ పంటెన లకు దక్షిణమువరకు వాటర్‌ఫ్రంట్‌పెకడస్ రోడ్డు ఏర్పరచు పనికిగాను అనుభవము గల కంట్రాక్టర్లనుండి సీల్డ్ తత్ఫారములలో సీలు చేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారిచే 17—10—67 తేదీ 3 గంటలవరకు అందుకొనబడి అదే రోజు మ. 3—05 గంటలకు టెండరు దారులు వారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు సెట్టు ఒకటికి రు 2(రెండు రూపాయలు మాత్రం) నగదున ఫైనాన్షియల్ అడ్వైజర్ &చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి చెల్లించి పొందిన రశీదును దరఖాస్తుతోపాటు జతపరచి పంపి చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టుట్రస్ట్ వారినుండి పొందవచ్చును

టెండరుదార్లు గడచిన మూడు యేండ్ల లోనూ ఇటువంటి పనులకు రు. 1,17,650 విలువకు తక్కువ గాకుండా చేసినట్లు తగిన బుజువును దరఖాస్తుతోపాటు జతపరచి పంపవలయును. అట్లు జతపర్చి పంపనియెడల టెండరు ఫారములు బాతిలేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు. 2/— (రెండురూపాయలు మాత్రం) పైగిరు మరియు పోస్టు ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

పైట్టేటు మొత్తం:రు.1,17,650/

ఎస్. సుబ్బారావు,
చీఫ్ ఇంజనీర్.

పదవుల కోసం పార్టీలు మార్చడం గర్హనీయం

ఆంధ్ర శాసన సభ్యుల పార్లమెంటు సభ్యుల సభలో సంజీవరెడ్డి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 20: ఆయా ప్రధాన సమస్యల విషయంలో ఇంగ్లాండులోని లేబరుపార్టీవారివలె స్వేచ్ఛగా వోటు చేసేహక్కు ఉండటం నుంచిదని, స్వార్థానికి కాకుండా, ఒక్క గొప్పప్రయోజనంకోసం, పార్టీలు మార్చినట్లయితే, ఫర్వాలేదని, మంత్రి పదవులకోసం పార్టీలు మార్చటం మటుకు, దేశానికి వినాశకరమనీ, గర్హనీయమనీ కూడా లోక్‌సభ సభాపతి డాక్టర్ నీలం సంజీవరెడ్డి శనివేళ జూబ్లీహిల్స్‌లో శాసనసభ్యుల, పార్లమెంటు సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

ఈ సమావేశానికి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు హాజరయ్యారు. శాసనసమాజపు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చివరికి అభినందనలు తెల్పుతూ, ఆంధ్రదేశం శ్రీ సంజీవరెడ్డిని పెంచిందనీ, తమను పెంచిన ఆంధ్రదేశాన్ని పెంచటానికి రాజధానినగరానికి తరలిమారుచ వస్తూ, శ్రీ సంజీవరెడ్డి దోహదం చేయాలనీ ఆశించారు.

శ్రీ సంజీవరెడ్డి ఏడునెలల తరువాత ఇంత మందిని కలుసుకోవటానికి సంతోషకరంగా వున్నదనీ, సభాపతులు అయినవారు చాలా మెలకువగా,తక్కువగా మాట్లాడవలసివుంటుం దనీ, తాను సభాపతి అయినప్పటినుంచి ఏదో ఒకసారి తప్ప మాట్లాడటమే మానివేశామనీ, కొంచెం హెచ్చుతగ్గులుగా మాట్లాడితే ఢిల్లీలో పాక్కుల తీర్మానం వస్తుందనీ అన్నారు. మధ్య ప్రదేశ్‌లో ప్రభుత్వం మారాక, ఒక సమావేశం సందర్భంలో వెళ్ళి, ఎవరినీ గొప్పించకుండా, అందర్నీ మెప్పించి తప్పించుకువచ్చామని అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో తప్పించుకోవటం కష్టమని అన్నారు. ఏ పార్టీలో మానినా పాతమొగానే కనిపిస్తున్నవనిలన్నారు. ఇంగ్లాండ్‌లో స్పీకర్ తాము చాల కష్టపడుచున్న పరిస్థితిలో వున్నామని అన్నారనీ, ఆయన సభలోనూ, బయటా కూడా మాట్లాడారనీ, ప్రభుత్వం మంచిదంటే ప్రతిపక్షానికి కష్టమనీ, ప్రతిపక్షం మంచిదంటే ప్రభుత్వానికి కష్టమనీ, అయితే ప్రభుత్వం అనేది ఒకటి ఉన్నదని అన్నారనీ, ఆ మాటలు యిప్పుడు ఉదహరిస్తున్నామని అన్నారు. తాము ఇప్పుడు అదేపరిస్థితిలో వున్నామని అన్నారు. అచ్చన్న గారు ఇదే లుక్కుడ లేరనికూడా శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

1957 లో తెలంగాణాలోనే ఎన్నికలు జరిగినపుడు కొన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ వారికంటే, ప్రత్యర్థులే మంచివారని వినిపించిందనీ, వ్యక్తులయొక్క శీలం ముఖ్యమనీ, వారిని అభినందించామనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ప్రజాస్వామ్యంలో పుష్కలమైన పరిశీలించుకోవాలనిఅన్నారు. మనం ప్రపంచంలోని రాజ్యాంగాలన్నీ చూచి, అన్నిటిలోనుంచి మంచి తీసుకొని ఒక దివ్యమయిన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొన్నామనీ ఇప్పుడు 20 ఏళ్ళ తరువాత అట్టి రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి పెద్ద పరీక్ష వచ్చిందనీ చెప్పారు. దేశంలో ఎవరికి వారు వేరుపడిపోవాలనేటువంటి భావాలు, భాషలబట్టి, కులాలబట్టి పెరిగిపోతున్నవనీ, అయిదులక్షల జనాభాగల కొండజాతులకు ఒక రాష్ట్రమూ, తొమ్మిదికోట్లుగల ఉత్తర ప్రదేశ్‌కు ఒక రాష్ట్రము వుండాలంటే దేశం ఎక్కడకు దారితీస్తుందో, ఆత్మపరిశోధన చేసుకోవాలనీ విన్నవించారు. ఇట్టి రాష్ట్రాలు పనిచేయగలవని యిదివరకు తాము చెప్పామనీ, భాషారాష్ట్రాలు దేశంలో పరిపాలన సుకరం కావటానికి ఏర్పాటు చేసినప్పటికీ, భాషావేశాలు, కావేషాలు, దేశంలో పెచ్చుపెరిగి పోవటం శోచనీయం అనీ గర్జించారు. అయితే వాటిని అదుపులో పెట్టగలిగినటువంటి నాయకత్వం వంటి నాయకులు దివికేగారనీ, అదు పులో పెట్టగలవా లేవటా లేదనీ, చాల ప్రమాదకరమయిన వాతావరణం దేశంలో బయలు దేరుతోందనీ అన్నారు.

దేశంలో పర్వత, అఖండత పర్యాల్లానికి లంతా చెప్పేవారేగాని, అందరకు నడుముగిట్టి పనిచేసేవారే కనిపించడంలేదనీ, ప్రభుత్వంలో బాటు ప్రతిపక్షాలవారుగూడా నడుంకట్టుకుని పూనుకోవలసిన బాధ్యత ఉన్నదని గ్రహించాలనీ శ్రీసంజీవరెడ్డి హితవు ఇచ్చారు. ఇందునిమిత్తం ఒక "రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్" ఏర్పాటు చేసి, అందులో ఈ సమస్యలు ఆలోచించాలని అన్నారు. దేశంలో అన్నిరాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాలు కూడా ప్రజల అభిమానాన్ని పొందినవేనీ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిపార్టీకి మెజారిటీ ఉండనే ఉంటుందనీ అన్నారు. ఇక పార్టీలు మార్చడమనేది ఒక ప్రమాదం వచ్చిపడిందనీ, గత ఇరవై ఏళ్ళు మిగతా పార్టీల వారంతా కాంగ్రెసులోకే వచ్చారనీ, కాంగ్రెసుకు పెద్దమెజారిటీ ఉంది గనుక ఇది ఎవరికర్థమవుతుందనీ అన్నారు దేశంలో కాంగ్రెసునుంచి ఇతరపార్టీలకు పోవడమే గాకుండా ఇతరపార్టీలనుంచి కూడా కాంగ్రెసులోకి వస్తున్నారనీ, ఈ దోరణి చూస్తే పార్టీలను మార్చడాన్ని నిషేధిస్తూ, శాసనం ఒకటితెస్తే బాగుంటుందా అనీ, అయితే అలాచేస్తే వ్యక్తిస్వేచ్ఛకు భంగం వస్తుందేమో అనీ అన్నారు. మంత్రి పదవుల కోసం పార్టీలు మార్చడం మటుకు కూడదని, నలుగురు కూడబలుకున్నని చేసుకుంటే మంచిదేమో యోచించాలనీ అన్నారు. కీన్యాలో కెన్యాటా రెండో పార్టీవారు ముందుకలసి వస్తామనిచెప్పి, తరువాత మాటతప్పినప్పుడు, ముందుకలుపుకుని, మెజారిటీ వచ్చిన తరువాత పార్టీలు మార్చితే సభ్యులు స్థానాలు కోల్పోతారని, రాజ్యాంగాన్ని మారుస్తూ శాసనం చేశారని చెప్పారు. ఆ విధంగా 30 మంది సభ్యులు తమ స్థానాలు కోల్పోయారనీ, వాటికి మళ్ళీ ఎన్నికలు జరిగాయనీ చెప్పారు. బ్రిటన్‌లో లేబర్‌పార్టీలో రాడీసియా సమస్యపై ఒక 60 మంది లేబర్ పార్టీ వారే ప్రభుత్వంలో వోటు చెయకపోయినా, ప్రతిపక్షంలోని కన్సర్వేటివ్ పార్టీవారు ప్రభుత్వంలోబాటు చేశారనీ, పార్టీ శిక్షణపేరులో లేబర్‌పార్టీ సభ్యులను బయటకు పంపించ లేదనీ, ఆ సంగతి గమనించవలసి ఉంటుందనీ శ్రీ సంజీవరెడ్డి హితవు ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశాలకు తలమానికం వంటిది ఇంగ్లాండ్ అనీ, ఆ దేశంలోని సంప్రదాయాలను ఒరవడిగా భావిస్తున్నారనీ అన్నారు. పార్టీలు మార్చేవారిని ప్రజలే శిక్షిస్తే బాగుంటుందేమో అని అనిపిస్తున్నదనీ అన్నారు. ప్రజాస్వామ్యం సఫలం కావాలంటే సంఘంలోని నైతికస్థాయి బాగు పడాలనీ, కర్నూలులో ప్రభుత్వంపై విశ్వాస రాహిత్య తీర్మానం వచ్చినప్పుడు, అచ్చన్నగారు దానిని ప్రతిపాదించినప్పుడు రెండు వోట్లతో నెగ్గుతామని తాము అనుకుంటూ ఉంటే, తమపార్టీవారు ముప్పుతిప్పలు పెట్టి వోటు చేశారనీ ఆ సంఘటననుచూస్తే చుట్టాలవల్ల ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడూ కట్టేయలేమని వ్యక్తపరిచాడనీ, నైతికస్థాయి అవసరమనీ చెప్పారు. సంఘంలో బయలుదేరిన ఈ చెడ్డబాధాలు, అలవాట్లు పోవాలని విన్నవించారు. అహోరాత్రసమస్త దేశం అంతకీ కలతపడుతోందనీ, ఈ సమస్య పరిష్కారానికి అన్నిపార్టీలవారు తోడ్పడాలనీ చెప్పారు. ఈ రాష్ట్రంలో శాసనసభ చర్చలు ఉదాత్తమైనస్థాయిలో జరుగుతున్నాయని చెప్పడం తమకు ఎంతో సంతోషం కలిగించిందనీ, దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సంప్రదాయం ఉన్నదనీ, దీన్ని పెంచుకోవాలనీ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం సుస్థిరము అయ్యేటట్లు చూడాలనీ చెప్పారు.

రాష్ట్రాభివృద్ధికి శ్రీ సంజీవరెడ్డి కృషి

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అభినందనలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20: లోక్‌సభ సభాపతి శ్రీ సంజీవరెడ్డి ప్రాదయపూర్వకమైన స్వాగతమిస్తూ, గత 30 సంవత్సరాలుగా ఆయన రాష్ట్రాభివృద్ధికి దేశాభివృద్ధికి వివిధ రంగాలలో గణనీయమైన సేవ చేశారని శాసన సభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు.

సరిపాలనాదక్షుడుగాను, గొప్ప దేశభక్తుడుగాను, అఖిలభారత రాజకీయ నేతృత్వగానను శ్రీ సంజీవరెడ్డి సాధించిన విజయాలు అనేకం కలవని, ఆయన త్యాగాలు ప్రతివారికీ తెలుసునని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి లోకసభ సభాపతిగా ఎన్నిక కాగానే సమర్థుడైన లోకసభ సభాపతిగా మీరు నిరూపించగలరని తాను శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం సంపానని ఆయన తెలిపారు.

పోర్టుపను కళగా అవతరుకోవలసిందిగా కూడా తానాయనను సలహా యిచ్చానని, శ్రీ సంజీవరెడ్డి పోర్టులేని వ్యక్తిగా నెల్లడైన ఒక్క సంఘటన కూడా సంభవించ నందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానని అనటం లోపలే ఆయన సమర్థుడైన సభాపతిగా నిరూపించుకున్నారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

రాష్ట్ర శాసనసభ ఉన్నత సంప్రదాయాలను కాపాడుతున్నదని, ఆవాంఛనీయ సంఘటన లేవీ సంభవించడంలేదని ఇతర రాష్ట్రాలవారు కూడా తానాయనను సలహా యిచ్చారని, శ్రీ సంజీవరెడ్డి పోర్టులేని వ్యక్తిగా నెల్లడైన ఒక్క సంఘటన కూడా సంభవించ నందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానని అనటం లోపలే ఆయన సమర్థుడైన సభాపతిగా నిరూపించుకున్నారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

రాష్ట్ర శాసనసభ ఉన్నత సంప్రదాయాలను కాపాడుతున్నదని, ఆవాంఛనీయ సంఘటన లేవీ సంభవించడంలేదని ఇతర రాష్ట్రాలవారు కూడా తానాయనను సలహా యిచ్చారని, శ్రీ సంజీవరెడ్డి పోర్టులేని వ్యక్తిగా నెల్లడైన ఒక్క సంఘటన కూడా సంభవించ నందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానని అనటం లోపలే ఆయన సమర్థుడైన సభాపతిగా నిరూపించుకున్నారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

రాష్ట్ర శాసనసభలో ఇట్టి దృశ్యాలు నిత్యకృత్యంగా పుంటున్నవని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఇంతమాత్రాన మన శాసనసభ ఉత్తేజకరంగాలేదని భావించరాదని, మన శాసనసభలో కూడా ఉద్రేకంతో సభ్యులు మాట్లాడటం కలదని, అయితే మన సభ్యులు వోర్పులో, సంయమనంతో మాట్లాడుతారని ఆయన చెప్పారు.

శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ సంజీవరెడ్డివైపు తిరిగి ఇలా అన్నారు: 'ఇప్పుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా వుంటూ, రాష్ట్రాన్ని అద్భుతంగాలలోకు పెరుగునపరచేందుకుమీపల్ని మించిపోవాలని ప్రయత్నిస్తున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏకాయవంతమైన నాయకుడుగా, పరిపాలనాదక్షుడుగా నిరూపించుకున్నారు.''

పేదవర్గాల అభివృద్ధికి కృషి

నగరపాలక సంఘానికి శ్రీ సంజీవరెడ్డి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 18: హైదరాబాద్‌నగరాన్ని సుందరనగరంగా, పేద ప్రజానీకం అభివృద్ధికి హైదరాబాద్ నగర పాలకసంఘం మరింత శ్రద్ధతో, పట్టుదలతో కృషిచేయాలని లోకసభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ భూశోధనలో 50 వేల రూపాయల ఖర్చుతో నిర్మించదలచిన కమ్యూనిటీహాలుకుపునాదిరాయివేస్తూ చెప్పారు.

నగరపాలక సంస్థ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు ఎవరికి ఓటు వేయాలనే విషయంలో ఆలోచించి, ప్రజాసేవ చేయగల వారికి ఓటు వేయాలని ఆయన సూచించారు. ఈ సంస్థ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు ఎవరికి ఓటు వేయాలనే విషయంలో ఆలోచించి, ప్రజాసేవ చేయగల వారికి ఓటు వేయాలని ఆయన సూచించారు. ఈ సంస్థ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు ఎవరికి ఓటు వేయాలనే విషయంలో ఆలోచించి, ప్రజాసేవ చేయగల వారికి ఓటు వేయాలని ఆయన సూచించారు.

నగరపాలక సంస్థ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితిలోనే ఖర్చు చేయాలనీ, ఎన్నికల ఖర్చు పరిమితి ఎక్కువగా వుండరాద

ఎ.సి. అంతిమదర్శనం: వేలాది నెల్లూరు రాక

బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి ప్రభృతుల పుష్పాంజలి: సాయంకాలం అంత్యక్రియలు

(స్వకీయ విలేఖరి) నెల్లూరు, సెప్టెంబరు 21:

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని నేటి రెల్లవారు యుమామునమద్రాసునుంచి యిక్కడకు తీసుకొనివచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, లోక్‌సభ సభాపతి శ్రీ సంజీవరెడ్డి మొదలైన నాయకులు ఎ. సి. మృతదేహానికి పుష్పాంజలి ఘటించారు. రాష్ట్రం నలుమూలలనుంచి వచ్చిన వేలాదిమంది ప్రజలు బాష్పాంజలి సమర్పించారు.

సుబ్బారెడ్డి అంత్యక్రియలలో పాల్గొనడానికి రాష్ట్రంలోని అన్నిప్రాంతాలనుంచి వచ్చిన గ్రామపురుషులతో నెల్లూరు పట్టణం నేడు ఎటుచూచినా మహాసముద్రంలా వున్నది.

వి. ఆర్. కళాశాల వరండాలో గ్రీష్మర్తువు ఎండాకాలపు ఆదివారమైనా వున్న సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని దర్శిస్తున్న ప్రతి ఒక్కరూ కంటతడిపెడుతున్నారు.

హోంమంత్రి శ్రీ ఎ.సి.సుబ్బారెడ్డి భౌతికకాయం(వ్యత్యేకమైన పోలీసువ్యానులో నేటిరెండు వారు సుమారు 2.25 గంటలకు యిక్కడకు చేరుకొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.మురళీధరరావు, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ విజయరాఘవరావు, శ్రీ ఆనం వెంకటరెడ్డి శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రభృతులు ఎదురువెళ్లి ఎ సి భౌతికకాయాన్ని స్వీకరించారు.

శ్రీ సుబ్బారెడ్డి ముగ్గురు కుమారులు వెంకటసుబ్బారెడ్డి, భక్తవత్సలరెడ్డి, సుకేంద్రరెడ్డి, సుబ్బారెడ్డి సోదరులు మృతదేహం వెంట వచ్చారు. మృతదేహాన్ని వి.ఆర్. కళాశాల ఆవరణలో అందంగా అలంకరించిన వేదికపై వుంచారు. వేలాది మంది స్త్రీ పురుషులు రాత్రి అంతా తమ నాయకునికి తుది అంజలి ఘటించడంకోసం అక్కడ వేచివున్నారు. మృతదేహాన్ని దర్శించడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు జరిగాయి. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ప్రభృతులు యిక్కడకు వచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి మృతదేహాన్ని మూడు గంటలకు పూర్తిగాంపుగా పెద్దాపురిరావాలి తీసుకొని వెళ్ళి అక్కడ దహనసంస్కారాలు చేస్తారు

శ్రీ సుబ్బారెడ్డి భౌతిక కాయం యిక్కడకు చేరగానే వన్నసిబల్లులు వచ్చారు.

బ్రహ్మానందరెడ్డి. సంజీవరెడ్డి ప్రభృతుల పుష్పాంజలి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటఉదయం10—30గంటలకు మద్రాసు నుంచి యిక్కడకు వచ్చిన వెంటనే వి ఆర్ కళాశాలకు వెళ్లి శ్రీ సుబ్బారెడ్డి భౌతికకాయంపై పూలగుచ్చాలను వుంచారు. పురపాలక శాఖామంత్రి శ్రీ వి. వెంకటరామనాయుడు, సహాజీవమంత్రి శ్రీ కె. బలరామిరెడ్డి రాజ్యసభ సభ్యులు మిస్ మేరీ నాయుడు

(మిగతా 4 వ పేజీలో)

సింహపురి సింహం ఇకలేరు

(1 వ పేజీ తరువాయి)

ఒక ప్రేమపాత్రుడైన మిత్రుని కోల్పోయింది.''

లోకసభ సభాపతి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీ ఎ. సి. మనకిక లేరు. అంతిమ యాత్ర చేస్తున్నారు. రెండు నెలలుగా ఆయన పడిన బాధ దుర్భరమైనది. దానిని చూచి నాకే ఎంతో కష్టమనిపించింది. ఆయన ఎంతో ధైర్యంతో ఆ బాధను భరించారు. ఆ వ్యాధి కాన్సర్ చాలా ప్రమాదకరమైనది. ఆయన ధైర్యంగల వ్యక్తిగనుక భరించగలిగారు.''

''ఆయన పైకి చాలా కటినంగా కనిపించినా, హృదయం చాలా మంచిది. ఎవరు వచ్చినా, ఎప్పుడు వచ్చినా సహాయం చేసిన వ్యక్తి. ఎవరికి తెలుపుకోజనడుకాదు. అలాంటి మహావ్యక్తి అదరించారు.

ఆయన నెల్లూరు జిల్లాకే కాక ఆంధ్రదేశానికంతకు పెద్ద నాయకుడు. 60 ఏళ్ళు పెద్ద వయస్సుకాదు. ఇంకా పది సంవత్సరాల ఆయన రాజకీయ జీవితం మీకందరికీ తెలుసు. 25 ఏళ్లపాటు నెల్లూరు పట్టణానికి మున్సిపల్ చైర్మనుగా ఉండటం సామాన్యం కాదు. మంత్రికావడం సులభం, కానిమున్సిపల్ చైర్మన్ కావడం కష్టం. ఆయన సేవ,ధైర్య సాహసాలు, మీకు తెలియనివికావు.

అలాంటి నాయకుణ్ణి మనం కోల్పోయాం. ఎవరూ శాశ్వతంగా ఉండరు. గొప్ప నాయకులంతా పోయారు. పట్టాభి, ప్రకాశం వంటి పెద్దతరం నాయకులు పోయారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, వారి తరువాత తరానికి చెందిన కళా వెంకటరావు, పర్లంగాజువారితరం వారు.

ప్రతివారికి విద్యుక్తధర్మం, చేయవలసిన పనిఉంది. అది ముగించుకునిఅందరూపోతారు. ప్రజల మన్ననలు పొందిపోయేవారు పుణ్యపురుషులు. అలాంటి పుణ్యపురుషులలో శ్రీ ఎ. సి. ఒకరని మనం గర్వించాలి. ఆయనఆత్మకు శాంతి కలుగుగాక. వారి కుటుంబానికి సానుభూతి.'

కేంద్ర సహాయమంత్రి శ్రీ రఘునాథరెడ్డి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం తరపున కేంద్రమంత్రిమండలి తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. శ్రీ ఎ. సి. త్యాగానికి జోహారు అర్పించారు.

''ఎవరుపోయినా, ఎవరు అడిగినా వరాలు ఇచ్చే శ్రీ పరమశివుడైన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పరమపదానికి శ్మశానవాటికలో నేడు పరమపదం చేరుకుంటున్నారని ఆయన ఆత్మకు శాంతికలగాలనీ అన్నారు.

ఎ. సి. జీవితం మహాకావ్యం వంటిది. ఆయన త్యాగోదాత్త నాయకుడు. అందరు ప్రయాణం చెయ్యవలసినవారే. వారి చావు తత్వమని మనం గుర్తించం. దానిని తెలుసుకుని మంచిపనులు చేస్తే మన జీవితం ధన్యమవుతుంది.

తరువాత రాష్ట్రమంత్రి శ్రీ వెంకటరామనాయుడు మాట్లాడుతూ నెల్లూరు పట్టణాన్ని ఒకతరంపాటు ఏకచ్ఛత్రాధిపతిగా నిర్మాణాత్మకమైన పద్ధతిగా వున్నదని ఇద్దరు ప్రధానులు పురస్కరించారు.

వివిధ సాంఘిక,ఆర్థిక, రాజకీయవ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవనం సహకారం పెంపొందడం ముఖ్యమని నొక్కి చెప్పారు. విశ్వరాజ్యసమితి ప్రణాళికలో పేర్కొనబడిన మార్గాలద్వారా ఇతరులు తమ నిత్యసాన్నిధ్య పురుషుడు టించారు. జాతివిద్వేష, వలసత్వాల నిర్మూలనకు ఇతర దేశాలతో కలసి కృషిచేయాలని నిశ్చయించారు.

అణ్వస్త్రాలతోనూ అణ్వితరాల అయుధాలను సంబంధించి సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణ జరగాలని వారు తమ ప్రసంగంలో నొక్కి చెప్పారు.

అన్ని అంతర్జాతీయ సమస్యలను ఆ యా దేశాల వారు శాంతియుత మార్గాలద్వారా పరిష్కరించుకోవాలని బలప్రయోగ విధానం చేయ్యరాదని ఇద్దరు ప్రధానులు అంగీకరించారు. ఈ సందర్భంలో, కొలంబో ప్రతిపాదనలు, తాష్కెంట్ ఒప్పందం సూత్రబద్ధంగా ఆచరణీయాలు అవుతున్నాయని శాంతిని వారు వ్యక్తపరచారు.

పశ్చిమాసియా సమస్య

పశ్చిమాసియా సమస్యకు న్యాయసమ్మత మైన, గౌరవప్రదమైన పరిష్కారం త్వరలో జరుగగలదనిఆశాభావం వ్యక్తపరచారు. పరిష్కారం ఫలితంగా ఆ ప్రాంతంలో శాంతి పునరుద్ధరించబడగలదని, 1967 జూన్ 4వ తేదీనాటి స్థితులకు స్థిత్యాలు ఉపసంహరించబడగలవని తాముభావిస్తున్నామన్నారు. సైనిక దురాక్రమణద్వారా ఆక్రమించుకున్న భూభాగాన్ని వేషరతుగా ఖాళీచేయాలని వారు నొక్కి చెప్పారు.

నిర్మాణాత్మకమైన పద్ధతిగా వున్నదని ఇద్దరు ప్రధానులు పునరుద్ఘాటించారు.

వివిధ సాంఘిక,ఆర్థిక, రాజకీయవ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవనం సహకారం పెంపొందడం ముఖ్యమని నొక్కి చెప్పారు. విశ్వరాజ్యసమితి ప్రణాళికలో పేర్కొనబడిన మార్గాలద్వారా ఇతరులు తమ నిత్యసాన్నిధ్య పురుషుడు టించారు. జాతివిద్వేష, వలసత్వాల నిర్మూలనకు ఇతర దేశాలతో కలసి కృషిచేయాలని నిశ్చయించారు.

అణ్వస్త్రాలతోనూ అణ్వితరాల అయుధాలను సంబంధించి సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణ జరగాలని వారు తమ ప్రసంగంలో నొక్కి చెప్పారు.

అన్ని అంతర్జాతీయ సమస్యలను ఆ యా దేశాల వారు శాంతియుత మార్గాలద్వారా పరిష్కరించుకోవాలని బలప్రయోగ విధానం చేయ్యరాదని ఇద్దరు ప్రధానులు అంగీకరించారు. ఈ సందర్భంలో, కొలంబో ప్రతిపాదనలు, తాష్కెంట్ ఒప్పందం సూత్రబద్ధంగా ఆచరణీయాలు అవుతున్నాయని వారు అంగీకరించారు.

హిందూ మహాసముద్రం శాంతియుత ప్రాంతం

హిందూమహాసముద్ర ప్రాంతం శాంతియుతప్రాంతంగానే వుండాలన్న తమ నిత్యాసాన్ని ఇద్దరునాయకులు పునరుద్ఘాటించారు. హిందూమహాసముద్ర ప్రాంతంలో విదేశీస్థావరాలు నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నదృష్ట్యా ఈ విషయాన్ని ఉభయ ప్రధానులు ఉద్ఘాటించాడానికి ప్రాధాన్యం కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

విబంధ విధానం

ప్రపంచశాంతిభద్రతకు విబంధ విధానం నిర్మూలనమే ప్రధానమైనదని ఇద్దరు ప్రధానులు పునరుద్ఘాటించారు.

ఎ. సి కి. అంత్యక్రియలు

(1 వ పేజీ తరువాయి)

పరిషత్ కార్యాలయం వారివారసులు, పెద్ద బజారు, చిన్నబజారు, ట్రంకురోడ్డు, సుబేదార్ పేట, పప్పుల వీధి, సెట్టి గుంట రోడ్డు మీదుగా అల్లాపు వాటికకు దారిపొడవునా రెండు లక్షల మంది పూరేగింపులో పాల్గొన్నారు.

రాత్రి 6 న్నర్ర బాజవుకు పూరేగింపు సాగింది.

రంగనాథ లలయమునుంచి, పెద్దబజార స్వామి లలయమునుంచి అందు సర్వారులు వచ్చాయి. వాని పాడవుతూ, జనం మేడల మీద, చెట్లపైన కూర్చొని శ్రీ ఎ. సి. దేహంపై పుష్పవర్షం కురిపించారు. జనజాలనికి తట్టుకోలేక కొన్ని చెట్లు విరిగిపోయినాయి.

కరెన్సీనోట్లు విసిరి మార్వాడీ వర్తకుల భక్తంజలి

పూరేగింపు చిన్నబజారుగుండా సాగుతుండగా మార్వాడీ వర్తకులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి భౌతికకాయంపై కరెన్సీ నోట్లను కురిపించారు.

పూరేగింపు పాడుగునా వేలాది ప్రజలు పుష్పాంజలి ఘటించారు.

ప్రజలు క్రమశిక్షణతో వర్తించి తుదిసారిగా తమ ప్రియతమ నాయకునిపట్ల భక్తి భావం వ్యక్తం చేసుకున్నారు.

ముఖ్యమంత్రి లోక్‌సభ సభాపతి ఆగమనం

నెల్లూరు, సెప్టెంబర్ 21— ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి మద్రాసునుంచి ఇక్కడకు ఉదయం10.30 నిముషాలకు వచ్చారు. నరసరావు వి.ఆర్. కళాశాల మైదానానికివెళ్లి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి భౌతిక కాయంపై పూలమాలలు వుంచారు. స్థానిక శాఖా మంత్రి శ్రీ ఎస్. వెంకటరామనాయుడు, మాజీ మంత్రి శ్రీ వి. బలరామిరెడ్డి,రాజ్యసభ సభ్యులు మేరీ నాయుడు కూడా వచ్చి జోహారు అర్పించారు.

చాలా మంది శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, రాపూరు నియోజక వర్గం నుంచి వేలాది జనంవచ్చి, శ్రద్ధాంజలి సమర్పించారు. శ్రీ ఎ.సి. సోదరి శ్రీమతి పద్మమ్మ కన్నీటితో వచ్చి భౌతిక కాయాన్ని చూచి గాఢంగా నివాళులు అర్పించారు. శ్రీ ఎ. సి. కుమారులు, కుమార్తెలు సోదరులు దుఃఖసాగరంలో మునిగారు. (స్వ.ని.)

ఎ.సి. ధనధాన్యసంపన్నతంగా కొన్ని దేశాల వైఖరిలో సరళత: కొలంబోలో ప్రధాని వివరణ

కొలంబో, సెప్టెంబర్ 21:

సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొనే విషయంలో కొన్ని దేశాల వైఖరిలో సరళత వచ్చినదంటే, అందుకు కారణం విబంధవిధానమేనని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ పేర్కొన్నారు.

ప్రముఖగాంధి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ విబంధ విధానం అతి ముఖ్యమైన పాత్రను ఇక ముందు కూడా నిర్వర్తించగలదనడంలో తనకెట్టి సందేహం లేదన్నారు.

''భారతదేశంలో విబంధవిధానం ప్రస్తుత పరిస్థితులో ఎంతవరకు అనుసరణీయమన్న నిశ్చయంపై నిరంతరం చర్చ జరుగుతూ వుంటుంది. సింహళంలో కూడా ఆ విధంగా జరుగుతూ వుంటుందో లేదో నాకు తెలియదు. అయితే ప్రస్తుత పరిస్థితులో విబంధ విధానం అవసరతను మీ ప్రధాని గమనించారని చెప్పడానికి నాకెంతో సంతోషంగా వుంది. అని ఆమె అన్నారు.

అగ్నేయాసియా రాజ్యాల మధ్య సహకారం విబంధ విధానానికి వ్యతిరేకమా అని పాకిస్తానీ విలేఖరి ప్రశ్నించారు.

దానికి శ్రీమతి గాంధి జవాబిస్తూ తాను ఆ విధంగా భావించడం లేదన్నారు.

విబంధం అంటే సైనిక కూటాలలో పాల్గొని లేకుండా ప్రతి సమస్యపై యోగ్యతాయోగ్యతలనుబట్టి నిర్ణయంతీసుకొనేస్వేచ్ఛను కలిగివుండడమని ఆమె వివరించారు. ప్రపంచంలో జరుగుతున్న సంఘటనలను చూడకుండా కళ్లు మూసుకొనుని దాని భావం కాదన్నారు. పశ్చిమాన దేశాల మధ్య ఈ నాడు పరస్పర సహకారావశ్యకత ఎంతగానో వున్నదన్నారు.

సహకారం అనేది విబంధ విధానంలో చైనాను నిరోధించడానికి ఉద్దేశించిన ఒక లక్ష్యమా అని పాకిస్తానీ విలేఖరి సరాసరి అడిగారు. ఈ సహకారానికి చైనాకు ఎలాంటి సంబంధం లేదని శ్రీమతి గాంధి జవాబిచ్చారు. అగ్నేయాసియా దేశాలు పటిష్టం కావడానికి ఆ సహకారం తోడ్పడగలదని ఆమె అన్నారు. చైనా నిరోధం అంటే ఏమిటో తనకు అర్థం కావడం లేదన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ (టోక్యోలో) శ్రీ చాగ్లా ఈ మేరకు ప్రకటనలు చేశారు కదా అని ఆ విలేఖరి చెప్పగా శ్రీ చాగ్లా అలా చెప్పివుంటారని తాను అనుకోవడం లేదని శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ ప్రకటనను తప్పుగా పేర్కొన్నట్లు తనకు తాడే వివరించగలరని శ్రీమతి గాంధి బదులు చెప్పారు.

తైవాన్ స్వతంత్ర దేశమన్న శ్రీ దేశాయ్ ప్రకటన గురించి పాక్ విలేఖరి ప్రశ్నించగా శ్రీ దేశాయ్ ఆ విధంగా ప్రకటన చేసివుంటారని తాను భావించడం లేదని ప్రధాని అన్నారు. ఒక విలేఖరి ఆ ప్రకటన చేశారని ఆమెకు చెప్పారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టమేనన్నారు.

రు. 1 లక్ష 80వేల దొంగ బంగారం

హైదరాబాదులో ఎంద ఎక్సైజ్ అధికారులచే పట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 21— సుమారు 1 లక్ష 80 వేల విలువగల, విదేశీ సుంకాలతో వున్న 99 బంగారు దిమ్మలను నేడిక్కడ కేంద్ర ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ బంగారు దిమ్మలు ఒక్కొక్కటి 10 తులాల బరువు గలవి.

బొంబాయినుంచి వస్తున్న ఒక కారును అటకాయించి కేంద్ర ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంటు శ్రీ ఎస్. తులసీదాస్ (పీర నిరోధం) ఇన్‌స్పెక్టరు సిద్దేశ్వరర్ సోధించగా, ఆ కారులో దొంగరవాణా అవుతున్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆకారు విజయవాడ వెడుతున్నట్టు విశ్వసించబడుతోంది.

ఇటీవల దొంగ రవాణా బంగారం పట్టివేతలలో ఇంత పెద్ద మొత్తంలో బంగారం ఏ సందర్భంలోను స్వాధీనం కావటం జరుగలేదు.

ఏజెంట్లు కావలెను

క్రింద పూళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక చిత్రవారపత్రిక పంపిణీ ధారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మ్యూన్ సెండర్లు కావలెను.

పూరు		ఎల్లా
కొరాడు	—	ఖమ్మంనెట్
కొమ్మూరు	—	గుంటూరు
నార్కాట్‌పల్లి	—	నల్గొండ

మేనేజర్ ఆంధ్రపత్రిక

జీవితభీమా మీ కుటుంబాన్ని సంరక్షిస్తుంది





పిల్లల్ని ఏవిధమైన లోటూరాకుండా పెంచాలని ప్రతి తండ్రీ ఆశించడం సహజం. మీరు నేచుకోక పోయినా మీ అబ్బాయికి పెద్ద చదువులు చెప్పించాలి. అమ్మాయికి ఘనంగా వివాహం జరిపించాలి. మీకూ మీ భార్యకూ వార్ధక్యంలోనూ జీవితం సాఫీగా జరిగిపోవాలి.

వీటన్నిటికీ జీవిత భీమా పూచీ తీసుకుంటుంది. మీరున్నా లేకపోయినా మీ కుటుంబాన్ని సంరక్షిస్తుంది. నేడే మీ భీమా ఏజంటుని కలుసుకోండి. మీ భావి జీవితం సుఖమయంగా వుండేందుకు అనువైన పాలసీ గురించి సలహా ఇస్తారు.

IPHLICSZ 63

జీవిత భీమా సాటిలేనిది

భారత-సింహళ ప్రధానుల ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

దేశాలు సాధిస్తున్న పురోభివృద్ధిని సమాన్యగా ఉభయులకు ఆపక్తిదాయకమైన విషయాలపై అభిప్రాయాలు తెలుపుకోవాలని ఇద్దరు నాయకులు అంగీకరించారు.

విశ్వరాజ్యసమితి ఆధ్వర్యాన జరుగనున్న వాణిజ్యం, అభివృద్ధి మహాసభలో సమస్యలపై సాధ్యపరిచడానికి రెండు దేశాలు కలసి పనిచేయాలనిఆమోదించారు. ఈ సందర్భంగా పక్షంలోపాం త్వరాత భారత్‌లో ఉభయపక్షాల వారు మంత్రిత్వస్థానంలో సమావేశమై చర్చిస్తారు.

ఇద్దరు ప్రధానులు తమ చర్చలలో వాణిజ్యం ఆర్థిక సహకారం, భారత్—శ్రీలంక ఒప్పందం అమలు, దక్షిణాసియా, ఆగ్నేయాసియా, హిందూమహాసముద్ర ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితి, విబంధ విధానం, వియత్నాం, మధ్య ఆసియా, ప్రాంతీయ సహకారం మొదలైన సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి.

భారత—శ్రీలంక ఒప్పందం అమలుకు ఉభయపక్షాలు సన్నాహకార్యాలు తీసుకొనడం పట్ల ఇద్దరు నాయకులు సంతృప్తి ప్రకటించారు.

ఒప్పందాన్ని ఆచరణీయం అమలుపరచడంలో కొంత పురోగతి సాధించిన తర్వాత మిగతా 150 వేలమంది కొరకు సమస్యను పరిష్కరించే చేయట్టాలని ఇద్దరు ప్రధానులు నిర్ణయించారు.

ఒప్పందాన్ని సమీక్షించడంలో సామరస్య పూర్వకంగా వ్యవహరించాలని వారు అంగీకరించారు.

హిందూ మహాసముద్రం శాంతియుత ప్రాంతం

హిందూమహాసముద్ర ప్రాంతం శాంతియుతప్రాంతంగానే వుండాలన్న తమ నిత్యాసాన్ని ఇద్దరునాయకులు పునరుద్ఘాటించారు. హిందూమహాసముద్ర ప్రాంతంలో విదేశీస్థావరాలు నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నదృష్ట్యా ఈ విషయాన్ని ఉభయ ప్రధానులు ఉద్ఘాటించాడానికి ప్రాధాన్యం కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

విబంధ విధానం

ప్రపంచశాంతిభద్రతకు విబంధ విధానం నిర్మూలనమే ప్రధానమైనదని ఇద్దరు ప్రధానులు పునరుద్ఘాటించారు.

నక్సల్బరీలో సరిహద్దు రక్షణ దళాలను నియమించాలి

రాజ్ నారాయణ్ సూచన: కమ్యూనిస్టులు పోలీసులు కుమ్మక్కవుతున్నట్లు ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: నక్సల్‌బరీ ప్రాంతంలో సరిహద్దు రక్షణదళాన్ని నియమించాలని వారం రోజులపాటు ఆ ప్రాంతాలలో పర్యటించి తిరిగివచ్చిన సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణ నేడు ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్‌లోని పోలీసులు అతివాద కమ్యూనిస్టులతో చేతులు కలుపుతున్నారనీ, నక్సల్బరీలో శాంతి భద్రతలను రాష్ట్ర ప్రభుత్వం పరిరక్షించలేక పోతున్నదనీ పేద ఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రాజనారాయణ అన్నారు.

నేపాల్ కమ్యూనిస్టు అధ్యాలు నక్సల్‌బరీలోని అతివాద కమ్యూనిస్టులకు చైనా రాయబార కార్యాలయం ఆర్థిక సహాయం చేస్తున్నదని తెలుపడానికి తమవద్ద సాక్ష్యాధారం ఉన్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతానికి నక్సల్బరీలో ప్రశాంతత ఉన్నప్పటికీ, కోతల సమయంలో తిరిగి అల్లరులు చెలరేగవచ్చునని శ్రీ నారాయణ అన్నారు.

నక్సల్బరీలో తీవ్రవాదులకు ప్రభుత్వం సహాయం చేస్తున్నదనే భావం అచ్చటి ప్రజలలో ప్రబలి వున్నది. ప్రజలను తుపాకి గొట్టాలు ధాటాళంగా యిచ్చినట్లయితే తమను తాము రక్షించుకోగలరు. పోలీసుల సైనికదళాలను లగత్యం పాలికి వుండదు అని ఆయన అన్నారు.

రాష్ట్రమంత్రివర్గంలో భిన్నస్వామిగా వుంటున్న సంయుక్త సోషలిస్టు పార్టీ ఏయే చర్యలు గైకొనగలదని ప్రశ్నించగా తాము పార్టీకి ఒక వివేదిక సమర్పించగలమనీ, పార్టీ ఏ చర్య గైకొంటుందో తమకు తెలియదని ఆయన అన్నారు.

కాంగ్రెసు పాలన మెరుగుగా వున్నదని ప్రజలు భావించకుండా వుండేటట్లు పరిపాలన కొనసాగించాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు అన్నారు..

ఉత్తరప్రదేశ్ గురించి మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వపు భూమిని విధానానికి విరుద్ధంగా తమపార్టీ ఒకవుద్యమం నడుపగలదని అన్నారు.

కొరియా : మధ్యస్థపై సమితి పరిశీలన

అమెరికా ప్రతిపాదనలకు రష్యా వ్యతిరేకత

విశ్వరాజ్యసమితి, సెప్టెంబరు 21: కొరియా సమస్యపై అమెరికా నిన్నరష్యాపై విధాన సంబంధమైన ఒక విజయాన్ని సాధించింది.

సోవియట్ ముఖ్యప్రతినిధి ఫెడరెంకో గట్టి ఆధ్యంతరాలు తెలిపినప్పటికీ కొరియా సమస్యను గురించి వ్యవహరించే విషయంలో అమెరికా ప్రతిపాదనలకు సార్వభౌమ సంఘంలో మెజారిటీ మద్దతుదు అమెరికా ముఖ్య ప్రతినిధి గోల్డ్‌బర్గ్ చూరగొన్నారు.

శ్రీ గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ, కొరియా విదేశీకరణ పునరావాస బల్సరకు సంబంధించిన సమితి సంఘం నివేదికను, దక్షిణ కొరియా నుంచి అమెరికా సేనలు ఉపసంహరించాలన్న రష్యా ప్రతిపాదనలనుకూడా లక్షంలో చేర్చి సర్వప్రతినిధి సభ పరిశీలించాలని సూచించారు.

రష్యాప్రతినిధి ఫెడరెంకో చేసిన అభ్యంతరం తెలుపుతూ కొరియా విదేశీకరణ, పునరావాస బల్సరకై ఏర్పాటైన సమితిసంఘం, అమెరికా ఉద్దేశాల అనుసరణగా పనిచేసే లక్షణం కలిగి, దీని నివేదికను, సోవియట్ ప్రతిపాదనతో కలపరాదని అన్నారు.

అట్లీ ఆరోగ్యస్థితి ఆందోళనకరం

లండన్, సెప్టెంబర్ 20: బ్రిటిష్ మాజీ ప్రధాని ఎర్ల్‌అట్లీ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు, ఆయన చికిత్స పొందుతున్న ఆసుపత్రి నివేదిక పేర్కొన్నది.

గత పన్నెండు రోజులుగా ఆసుపత్రిలో శ్రీ అట్లీ చికిత్స పొందుతున్నారు. గత 24 గంటల్లోను వారి ఆరోగ్యం బాగా క్షీణించి పోయింది.

పుష్కలమైన పంటకు ముఖ్యమైనది!

పుష్కలమైన పంటకు క్రమమైన నీటి సరఫరా, తప్పనిసరి అయినది. కనుక నీటి సరఫరా క్రమముగా ఉండుటకు మీ పంపుసెట్టుయొక్క మోటారు పాడవకుండా రక్షణ యిచ్చే స్టార్టరు ఉండాలి. ఇలా మీరు హెచ్చు పంటను పండించుకోవాలంటే ఎమ్‌కె 1 డైరెక్ట్-ఆన్-లైన్ రకపు లేక స్టార్-డెల్టా రకపు ఎల్‌టి-ఎల్‌కె స్టార్టర్లలో ఒక దానిని పంచుకోండి.

ఇమిడికైన మరియు సొగసైన ఎల్‌టి-ఎల్‌కె స్టార్టరు మీ మోటారుకు పూర్తి రక్షణను యిస్తుంది. ఓవర్‌లోడింగ్ జరిగినపుడు లేక సప్లయి వోల్టేజి తక్కువగా ఉన్నప్పుడు యీ స్టార్టరు రక్షణమీ తప్పకుండా ట్రిప్ అయి, మోటారుకు ప్రసరించే కరెంటును ఆగిపోయేలా చేసి, దానిని కాలిపోకుండా ఉంచుతుందని మీరు నమ్మవచ్చును.

ఎల్‌టి-ఎల్‌కె స్టార్టరులోని రహస్యము ఏమిటి? దానియొక్క ప్రతి ఓవర్‌లోడ్ రిలే ఖచ్చితముగా కేలిబ్రేట్ చేయబడింది మరియు ప్రతిది ఆటోమేటిక్ టెస్ట్ బెంచి మీద పరీక్షింపబడినది. ఇంతే కాకుండా, యీ రిలే చేతితో రీ-సెట్ చేసే వరకుది కనుక ఓవర్‌లోడ్‌ను నిశ్చయముగా తెలుపుతుంది.

ఎల్‌టి-ఎల్‌కె స్టార్టరుయొక్క యింకొక ముఖ్యమైన అంశము దాని దృఢమైన కాయిల్. ఈ కాయిల్ వాక్యూమ్ ఇంప్రిగ్నేట్ చేయబడి బేక్ చేయబడింది. ఇంకా, దాని మీద 4000 ఓల్టుల ఇంపల్స్ పరీక్ష కూడ జరపబడింది. ఇటువంటి కఠినమైన పరీక్ష ఏ యితర స్టార్టర్ కాయిల్ మీద జరపబడదు.

కనుక, మీ పంపుసెట్టుయొక్క మోటారుకు రక్షణ కలిగించుటకు ఎల్‌టి-ఎల్‌కె మోటార్ స్టార్టర్లనే కావాలనండి. టైప్ ఎమ్‌కె 1 డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టర్లు 7.5 హార్స్ పవర్ వరకు మోటార్లకు, స్టార్-డెల్టా స్టార్టర్లు 15 హార్స్ పవర్ వరకు మోటార్లకు లభిస్తున్నాయి.

ప్రివ్‌గిలియర్ డివిజన్

LK

లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

పి.బి. బాక్స్ 278, బొంబాయి-1. పి.బి. బాక్స్ 019, కలకత్తా-16. పి.బి. బాక్స్ 328, న్యూఢిల్లీ-1.
పోస్ట్ బ్యాగ్ నెం. 6247, మద్రాసు-2.

SWT 78

అధికారము పొందిన స్టాకిస్టులు: ఈరో & రావ్, కాప్పింటు వీధి, విజయవాడ—1., యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, సికింద్రాబాద్, విశాఖపట్నం, శ్రీ రామా మోటార్ & జనరల్ స్టోర్స్, అనంతపూరు.

గంటల పంచాంగం

శ్రీప్లవంగనామ సం. భాద్రపద మాస చవితి 1967 సం. సెప్టెంబరు 22 శుక్రవారం శుక్ల చవితి పూర్తి, అర్ధరాత్రి 10.34, వర్జ్యం : ప. 6.02 మొదలు 7.50 వరకు రా. 9.26 మొదలు 11.14 వరకు.

1967 సం. సెప్టెంబరు 23 శనివారం శని : చవితి : సా. 8.17, భరణి : సా. 1.43 వర్జ్యం : రా. 3.14 మొదలు 5.2 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముంబెల్లన్
(మహాభారతము)

శ్రీప్లవంగనామ సం. భాద్రపద మాస : చవితి
శుక్రవారం

కీ॥ శే॥ శ్రీ ఏ. సి.

— — :o: — —

శ్రీ ఆనెం చెంచు సుబ్బారెడ్డిగారు ఇక లేరు. బుధవారం నాడు సాయంత్రం చివరిసారి కన్నుమూతతో ఆయన జీవితం, చరిత్ర నాయకత్వం అన్నీ భూతకాలిక విషయాలు అయిపోయినాయి ఆంధ్ర దేశంలో చరిత్ర గల ఒక వ్యక్తి కాలధర్మం చెందారు.

శ్రీ సుబ్బారెడ్డిగారిని సుబ్బారెడ్డి అనేకంటే ఏ. సి. అనే పేరుతో దేశం ఎరిగిఉంది. ఆ ఏ. సి. అన్న రెండు అక్షరాలలో, నెల్లూరు, నెల్లూరు జిల్లా 30 సంవత్సరాల చరిత్రే గాక, ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర కూడా కొంత ఇమిడివుంది.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి పన్నెండ్ల వయస్సే రాజకీయాలు అబ్బాయి. 1927 లోనే ఆయన రాజకీయాలలో ప్రవేశించారు ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు గాని కాంగ్రెసులో ప్రవేశించలేదు. 1927 అంతరం తెలుగు దేశంలో నడిచిన చరిత్ర ఇప్పుడు చాలా మందికి జ్ఞప్తిలో ఉండి వుండదు. దక్షిణ ప్రాంతంలో ఆ రోజులు ఒక పలుకుబడి తగ్గి ఇంకో పలుకుబడి పైకి వస్తున్న రోజులు. ఒక ఉద్యమం తగ్గి, ఇంకో ఉద్యమం రాజకీయ రంగాన్ని సర్వమూ ఆకర్షించుకొంటున్న రోజులు. అప్పుడు దేశం అంతటా కాంగ్రెసు ఒకే విధమైన పలుకుబడిని సాధించింది. దేశంలో జాతీయ వాదానికి ఏకైక ప్రతినిధిగా పైకి వచ్చింది.

అటువంటి ఏర్పాటులలో శ్రీ సుబ్బారెడ్డిగారు కాంగ్రెసులో చేరారు. ఇది 30 సంవత్సరాల క్రిందటిమాట. ఈ 30 సంవత్సరాలలో నెల్లూరుజిల్లాకు, తరువాత రాష్ట్రం అంతకూ— ఇట్లా సేవచేసారు. శ్రీ సుబ్బారెడ్డిగారి వ్యక్తిత్వం అభివృద్ధిలో ఈదశలన్నీ సమ్మేళనమై కొట్టవచ్చినట్లు కనిపిస్తాయి.

శ్రీ సుబ్బారెడ్డిగారు దాదాపు ఒక రెండు పుష్కరాలపాటు నెల్లూరు మున్సిపల్ కౌన్సిలు చైర్మన్‌గా ఎనిచేసారు. ఆయన ఆ తమ పదవీ కాలంలో ఆ పట్టణానికి ఏమి పని చేసింది, ఇప్పటి నెల్లూరు పట్టణ మే సాక్షి. ఆయన ఈ రెండు పుష్కరాల పట్టణపరిపాలనానుభవము ఆయనకు రాజకీయ జీవితంలో ఎంతో కలిసి వచ్చింది. పట్టు విడుపు అనే ప్రశస్త లక్షణం ప్రకృతిసిద్ధమైన విధంగా ఏర్పడి పోయింది. మాట పెళుసైనా, హృదయం మెత్తనైనది, అందరికీ ఆయనను ఆదర్శ పాత్రుడిని చేసింది. ఆయన ప్రాతికూల్యం పట్టువిడుపు కలిగి ఉండేది. ఆయన అనుకూల్యము జాగ్రత్త, నిజాయితీ కలవి అయినాయి ఆంధ్ర రాజకీయాలలో శ్రీ ఏ. సి. నిర్వహించిన భూమికయొక్క లక్షణాలు పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది.

కాంగ్రెసులోను, రాష్ట్రంలోను ఉన్న పలుకుబడిని బట్టి చూస్తే ఆయన ఎప్పుడో మంత్రి కావలసినవారు. 1960 లో మంత్రి అయినారు. తర్వాత కూడా మంత్రి పదవులు నిర్వహించారు. ఏ పదవిని నిర్వహించినా అందులో తాను గడించుకున్న అనుభవము, దక్షతను పించేవి. 1967 ఎన్నికల అంతరం ఆయన నడిచిన మార్గం ఆదర్శప్రాయమైంది. కాంగ్రెసు పట్ల భక్తితాత్పర్యాలే గాక, రాష్ట్రము, దేశము యొక్క భద్రతలను గూర్చిన పరాయణ భావం కూడా ఆయనడిచిన చరిత్రలో వ్యక్తం అయింది.

ఆ పదవి నిర్వహిస్తూనే శ్రీ సుబ్బారెడ్డిగారు తనువు చాలించారు. విద్యుక్త ధర్మ నిర్వహణలో ఆదమరువని వారి జీవితంలో వారి 60 వ ఏట చివరి తెరజారిపోయింది. అఖిల ఆంధ్ర దేశము విషాదంలో మునిగింది. ఆకారంలోనే గాక, రాజకీయాలలోగూడా ఒడ్డు పొడుగు గల ఒక వ్యక్తి ఆత్మ అంతంలో, భౌతికకాయం ఎంద భూతాలలో కలసిపోయాయి. వారి ఆత్మకు శాంతి కలుగుగాక.

— — :o: — —

కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సభ

జెనిడాడ్‌లో ప్రారంభం

పోర్టఆఫ్‌స్పెయిన్ సెప్టెంబర్ 20 : 30 కామన్వెల్త్ దేశాల ఆర్థికమంత్రుల మహాసభ నేడిక్కడ ప్రారంభమయింది. ప్రపంచ ఆర్థికపరిస్థితిని గురించి, అభివృద్ధి పథంలోని దేశాలకు కామన్వెల్త్ సహాయాన్ని గురించి వీరు చర్చిస్తారు.

ట్రినిడాడ్ ప్రధానమంత్రి డాక్టర్ ఎరిక్ విలియమ్స్ ఈ సమావేశంలో మాట్లాడుతూ, కామన్వెల్త్ పరిస్థితిపై నెలకొన్న సందేహాల మధ్య మనం సమావేశమవుతున్నామన్నారు. అయితే విభిన్నదేశాలు పరస్పర విశ్వాసం, నమ్మకం కలిగి కృషిచేయడానికి అనువైన పద్ధతులను ఈ సభ ప్రదర్శించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

అధ్యక్షుడుగా ఎన్నికైన డాక్టర్ విలియమ్స్ అభివృద్ధిచెందిన దేశాలకు పెట్టుబడికి ప్రోత్సాహం ఇచ్చేందుకు దుంధ్రాంగం ఏర్పాటు కావలసిన ఆవశ్యకతను గురించి ప్రసంగించారు.

స్థిరమైన అంతర్జాతీయ ద్రవ్యపరిస్థితిపైన కామన్వెల్త్‌లో అంతగా అభివృద్ధి చెందని దేశాలు, పారిశ్రామిక ప్రాంతాల ఆసరా ఆధారపడివున్నవని ఆయన అన్నారు.

ఈ సభకు ట్రినిడాడ్ గవర్నర్ జనరల్ సర్ సాల్మన్ దాస్ ప్రారంభోత్సవం చేస్తూ, ప్రపంచంలోని ప్రధానమైన ఆర్థిక సమస్యలు కొన్నింటిని పరిష్కరించడంలో ఈ సభ తోడ్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

భారత ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ వందన సమర్పణ చేస్తూ పెక్కుజాతుల ప్రజలతో కూడుకొని, నవష్టి ఏకకుటుంబంగా వున్న ట్రినిడాడ్ ఉత్తేజాన్ని కలిగించే సాధనంగా ఉపయోగపడగలదని సూచించారు.

మందుల ధరల చట్టానికి సవరణలు

కేంద్రం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : 1966 మందుల ధరల ఉత్తర్వులో రెండు ప్రధాన మైన సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నేడొక ప్రకటన జారీ చేసింది.

మందుల టోకు ఉత్పత్తి ఖర్చు మొత్తం, టోకు ధర, చిల్లర ధరలను తెలిపే నివేదికను ఉత్పత్తి సంస్థలు ప్రభుత్వానికి అమోదం నిమిత్తం సమర్పించటం ఒక సవరణ. కొత్త మందులను మార్కెటులోనికి తీసుకు రావటానికి ముప్పుడు గల నిబంధనలను తేలిక చేయటం రెండవ సవరణ.

ఉత్పత్తి సంస్థలు తెలియు జేసిన ధరలను నాలుగు నెలలోపున అవసరమని భావిస్తే కేంద్రం మార్చవచ్చు.

ఈ మార్పుల వలన ధరల ఆమోదం కోసం కేంద్రానికి ఆందేధరఖాస్తులపై సత్వర చర్య తీసుకొనటానికి వీలు కలుగుతుందనీ, కొత్త మందులు ప్రజలకు త్వర త్వరగా అందుబాటులోకి రాగలదనీ అశిస్తున్నారు.



ఎ. సి. మృతికి అసెంబ్లీ సంతాపం

(1 వ పేజీ తరువాయి)

పట వ్యభిచారకుడు. సాధారణ వ్యక్తులతో కూడా హృదయం విప్పి మాట్లాడే వాడు. ఆయన మరణంవల్ల పెద్ద అగాధం ఏర్పడింది. ఆయన పదిలిపెట్టిన ఆదర్శాలను అమలులో పెట్టినప్పుడే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుంది.

శ్రీ టి. సాపారావు (కాం) : ఎ. సి. ఇంక మనకులేడు. ఆయన మరణంవల్ల ఏర్పడిన వెల్తి భర్తీ చేయడం కష్టం. మా ఇద్దరికి చిరకాలంగా మైత్రి ఉంది. ఆంధ్ర రాజకీయాలలో నక్షత్రం రాలిపోయింది. పరిజుడ్డ హృదయంతో చిరునవ్వు చిందిస్తూ మాట్లాడే వాడు.

శ్రీ జి. బి. అప్పారావు (డెమొక్రాటిక్ ఫ్రంట్) : ఉదార ఉదాత్త ఆశయాలకు ఆయన హృదయంనిలయంగా ఉండేది. వీరుడుగాపుట్టి వీరుడుగా పెరిగి చివరకు వీరుడుగా మృత దేవతతో పోరాడి అమరులు కావారు.

శ్రీమతి సుమిత్రాదేవి (కాం) : చిన్నపెద్ద బీద, ధనిక తారతమ్యం లేకుండా అందరితో కలుపుగోలుగా మాట్లాడేవారు.

శ్రీమతి గాడ్‌ఫ్రీ (నామినేటెడ్) : ఆయన అందరికీ ఎంతో ఉత్తేజాన్ని కలిగించేవారు. 'రాష్ట్ర నాయకులలో అగ్రగణ్యులు.

శ్రీ కృష్ణంరాజువాడ్డార్ (కాం) :— 'జాతీయ మరణం ధ్రువం' పుట్టినవారు గిట్టక మానరు. అయితే ఎ. సి. మరణం మాత్రం ఆయనతో పరిచయం ఉన్న అందరికీ ఎంతో బాధ కలిగిస్తుంది.

ఆత్మగౌరవం గల వ్యక్తి

శ్రీ వి. బి. రాజు (రెవిన్యూమంత్రి) :— ఆయన మరణం రాష్ట్రానికి తీరని కొరత. దాన్ని తీర్చడానికి ఎంతో కాలం పడ్తుంది. 20 సంవత్సరాల పూర్వం నాకు ఆయనతో పరిచయం కలిగింది. నువిషి ఎన్నికల ఉన్నప్పుడు ఆయన ఉనికిని ఇతరులందరు గుర్తించేయగల ప్రత్యేకత ఆయనలో ఉండేది. ఎదుటివారి పరుషంగా మాట్లాడినప్పటికీ హృదయం చాలా మెత్తనిది. ఆయనతో సరస సంభాషణ చేయుచుండేటప్పుడు అందరికీ ఎంతో హుషారుగా ఉండేది. స్వార్థం కొరకు, పదవుల సంపాదన కొరకు ఆత్మగౌరవాన్ని ఆయన ఎప్పుడూ చంపుకొని వ్యవహరించలేదు.

శ్రీ వి. రామారావు (జనసంఘం) : లక్షల ఏండ్లుగా రాజకీయాలలో ప్రముఖ స్థానం అలంకరించి మంత్రిగా అనేక పదవులు నిర్వహించి తన ప్రతిభను నిరూపించుకున్న వ్యక్తి.

శ్రీ ఎస్. సుబ్బారావు (డెమొక్రాట్ ఫ్రంట్): నెల్లూరు జిల్లాలో పేద ప్రజల తరఫున ధనిక వర్గాలలో పోరాడిన నాయకుడు. వర్గీయ సుభాష్‌చంద్రబోసు హరిపుర కాంగ్రెసు తరువాత అధికమైన వర్గం వారు కాంగ్రెసు నుండి వెలివేసిన తరువాత శ్రీ బోసు నెల్లూరు వచ్చినపుడు ఇతర కాంగ్రెసు నాయకులను లెక్కచేయకుండా ఆ నాయకునికి అభంద స్వాగతం అభినందించాడు శ్రీ సుబ్బారెడ్డి. అసలు ఆయన రాజకీయ జీవితం తిరుగుబాటు కాంగ్రెసు వారిగానే ప్రారంభమైంది. అనేక సంవత్సరాలు నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గా ఉండేవారు. ఆయన అతి విశాల హృదయం కలవాడు. గత ఎన్నికల తరువాత కాంగ్రెసు సభా పక్ష నాయకత్వానికి కొంత మంది పోటీ చేయగా ప్రోత్సహించిన నాయకత్వ పోటీ నుంచి తప్పుకొని, నాయకుడుగా ఎన్నికైన శ్రీ బ్రహ్మానందరెడ్డికి సంపూర్ణ సహకారం అందచేయడంలోనే ఆయనవిశాలహృదయం వ్యక్తమవుతున్నది. ఆంధ్ర రాష్ట్రాన్నిశ్రీ ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఆయన మరణం గొప్పలోటు కలిగించింది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి: (సహకార మంత్రి) : ఆయన మృతి నుండు ఒక్క నాలుగు రోజులు ఆయన ప్రక్కనుండి ఆయన పడుతున్న బాధ చూస్తే నాకే ఎంతో బాధ కలిగింది.

త్యాగమూర్తి, నిష్కళంక చరితుడు. ఎంతటి శత్రువుకైనా మన్నించే ఉదాత్త స్వభావం గల విశాల హృదయుడు. నీతి నిజాయితీ గల నాయకుడు. ఆయన జీవితం ముందు తరాల వారికి ఆదర్శప్రాయమైంది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (కాం) 25 సంవత్సరాలు వరుసగా నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గా పని చేయడం సాధ్యమయిందంటే పని కాదు. ఆయన మునిసిపల్ రాజకీయాలలో ఉన్నప్పటినుంచి నాకు స్నేహితుడు.

శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ (కాం) సహనం నీకు కలవాయకుడు. పేద ప్రజలకు అండగా ఉండిన గొప్పజనబాంధవుడు.

శ్రీ ఎన్. ఆర్. అప్పారావు (కాం): శ్రీ ఎ. సి. తాంటి వ్యక్తులు మామూలు జీవితంలోనే గాక రాజకీయజీవితంలో కూడా అరుదుగా కనిపిస్తారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (డెమొక్రాట్ ఫ్రంట్): నెల్లూరుజిల్లా ఏకైక నాయకుడుగా అనేక సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్రవహిస్తున్నారు. నిష్కపట స్వభావం కలవాడు. రాజకీయంగా ఆయనతో విభేదించినవారికి కూడా ఎప్పుడూ చెడు తలపెట్టేవారు కారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (ప్రభుత్వ ముఖ్య సచేతక్) మంత్రిగా ప్రజానాయకుడు గాను అందరి మన్ననలు పొందినవాడు.

శ్రీ కె. అంజనారెడ్డి (ఇం): శ్రీ సుబ్బారెడ్డి దీరోదాత్తుడు. ధీశాలి. ధైర్యశాలి. తాను నమ్మిన సిద్ధాంతానికి పాటుపడి దాన్ని అమలుచేయు సిద్ధపడినవాడు. అతనంటే శత్రువులకు సింహస్వప్నం. ఆంధ్రదేశానికి ఆయన మృతి తీరని లోటు.

శ్రీ కట్టారి మునుస్వామి: (డెమొక్రాట్ ఫ్రంట్)*"ఆయన మా నెల్లూరు జిల్లావాసి. మా మండలం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ప్రముఖుడు. ప్రభుత్వ ఉత్తర్వులను లక్ష్యం చేయకుండా ప్రజాపనులకోసం పని చేసిన వ్యవహారకర్తయిన. రాజధానిలో పుట్టకురుపు అనువత్రికి ఆయన పేరు పెట్టాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్): హైదరాబాద్‌కు సెప్టెంబర్ చెడ్డ మాసంలాగా కన్పిస్తున్నది. పలుగురి మృతికి సానుభూతి తెలుపవలసివచ్చింది. ఆయన చేసిన పనులు చిరస్మరణీయాలు.

ఆత్మవిశ్వాసంగల వ్యక్తి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం): ఆంధ్రకు ఒక ప్రముఖుడు చనిపోవడం తీరని లోటు. ఏ పరిస్థితులలైనా తానుమారు చేయగల ఆత్మవిశ్వాసం గలవాడు. హైదరాబాద్—సికింద్రాబాద్ పట్టణాల పురపాలక సంఘాలను ఏకం చేసిన వర్తిత్మక ప్రజాస్వామ్యవాది. మంత్రిగా ఉన్నప్పుడు ధీటైన వెల్లగా శ్రీ కృష్ణమాచారి ఆంధ్రులతో మాట్లాడదనని అన్నప్పుడు తాను కూడా భీష్మించుకున్న వీరుడు. ఎప్పటికప్పుడుతిరుగుబాటు చేసే స్వభావం. వ్యక్తిత్వాన్ని విజయవాడకోటికృషిచేసేవాడు. వ్యక్తిత్వాన్నిఅభిప్రాయ సమన్వయంకోసంవిడిచిపెట్టినప్పుడు ఆయన పేరు స్మరిస్తే అట్టి పరిస్థితి కలుగకుండా ముందు తరాలవారు ఆదర్శప్రాయమైనది.

శ్రీ ఎస్. మహేంద్ర (డెమొక్రాట్ ఫ్రంట్): నెల్లూరు జిల్లాలో పేద ప్రజల తరఫున ధనిక వర్గాలలో పోరాడిన నాయకుడు. వర్గీయ సుభాష్‌చంద్రబోసు హరిపుర కాంగ్రెసు తరువాత అధికమైన వర్గం వారు కాంగ్రెసు నుండి వెలివేసిన తరువాత శ్రీ బోసు నెల్లూరు వచ్చినపుడు ఇతర కాంగ్రెసు నాయకులను లెక్కచేయకుండా ఆ నాయకునికి అభంద స్వాగతం అభినందించాడు శ్రీ సుబ్బారెడ్డి. అసలు ఆయన రాజకీయ జీవితం తిరుగుబాటు కాంగ్రెసు వారిగానే ప్రారంభమైంది. అనేక సంవత్సరాలు నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గా ఉండేవారు. ఆయన అతి విశాల హృదయం కలవాడు. గత ఎన్నికల తరువాత కాంగ్రెసు సభా పక్ష నాయకత్వానికి కొంత మంది పోటీ చేయగా ప్రోత్సహించిన నాయకత్వ పోటీ నుంచి తప్పుకొని, నాయకుడుగా ఎన్నికైన శ్రీ బ్రహ్మానందరెడ్డికి సంపూర్ణ సహకారం అందచేయడంలోనే ఆయనవిశాలహృదయం వ్యక్తమవుతున్నది. ఆంధ్ర రాష్ట్రాన్నిశ్రీ ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఆయన మరణం గొప్పలోటు కలిగించింది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి: (సహకార మంత్రి) : ఆయన మృతి నుండు ఒక్క నాలుగు రోజులు ఆయన ప్రక్కనుండి ఆయన పడుతున్న బాధ చూస్తే నాకే ఎంతో బాధ కలిగింది.

త్యాగమూర్తి, నిష్కళంక చరితుడు. ఎంతటి శత్రువుకైనా మన్నించే ఉదాత్త స్వభావం గల విశాల హృదయుడు. నీతి నిజాయితీ గల నాయకుడు. ఆయన జీవితం ముందు తరాల వారికి ఆదర్శప్రాయమైంది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (కాం) 25 సంవత్సరాలు వరుసగా నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గా పని చేయడం సాధ్యమయిందంటే పని కాదు. ఆయన మునిసిపల్ రాజకీయాలలో ఉన్నప్పటినుంచి నాకు స్నేహితుడు.

శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ (కాం) సహనం నీకు కలవాయకుడు. పేద ప్రజలకు అండగా ఉండిన గొప్పజనబాంధవుడు.

శ్రీ ఎన్. ఆర్. అప్పారావు (కాం): శ్రీ ఎ. సి. తాంటి వ్యక్తులు మామూలు జీవితంలోనే గాక రాజకీయజీవితంలో కూడా అరుదుగా కనిపిస్తారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (డెమొక్రాట్ ఫ్రంట్): నెల్లూరుజిల్లా ఏకైక నాయకుడుగా అనేక సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్రవహిస్తున్నారు. నిష్కపట స్వభావం కలవాడు. రాజకీయంగా ఆయనతో విభేదించినవారికి కూడా ఎప్పుడూ చెడు తలపెట్టేవారు కారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (ప్రభుత్వ ముఖ్య సచేతక్) మంత్రిగా ప్రజానాయకుడు గాను అందరి మన్ననలు పొందినవాడు.

శ్రీ కె. అంజనారెడ్డి (ఇం): శ్రీ సుబ్బారెడ్డి ధీరోదాత్తుడు. ధీశాలి. ధైర్యశాలి. తాను నమ్మిన సిద్ధాంతానికి పాటుపడి దాన్ని అమలుచేయు సిద్ధపడినవాడు. అతనంటే శత్రువులకు సింహస్వప్నం. ఆంధ్రదేశానికి ఆయన మృతి తీరని లోటు.

శ్రీ కట్టారి మునుస్వామి: (డెమొక్రాట్ ఫ్రంట్)*"ఆయన మా నెల్లూరు జిల్లావాసి. మా మండలం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ప్రముఖుడు. ప్రభుత్వ ఉత్తర్వులను లక్ష్యం చేయకుండా ప్రజాపనులకోసం పని చేసిన వ్యవహారకర్తయిన. రాజధానిలో పుట్టకురుపు అనువత్రికి ఆయన పేరు పెట్టాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్): హైదరాబాద్‌కు సెప్టెంబర్ చెడ్డ మాసంలాగా కన్పిస్తున్నది. పలుగురి మృతికి సానుభూతి తెలుపవలసివచ్చింది. ఆయన చేసిన పనులు చిరస్మరణీయాలు.

ఆత్మవిశ్వాసంగల వ్యక్తి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం): ఆంధ్రకు ఒక ప్రముఖుడు చనిపోవడం తీరని లోటు. ఏ పరిస్థితులలైనా తానుమారు చేయగల ఆత్మవిశ్వాసం గలవాడు. హైదరాబాద్—సికింద్రాబాద్ పట్టణాల పురపాలక సంఘాలను ఏకం చేసిన వర్తిత్మక ప్రజాస్వామ్యవాది. మంత్రిగా ఉన్నప్పుడు ధీటైన వెల్లగా శ్రీ కృష్ణమాచారి ఆంధ్రులతో మాట్లాడదనని అన్నప్పుడు తాను కూడా భీష్మించుకున్న వీరుడు. ఎప్పటికప్పుడుతిరుగుబాటు చేసే స్వభావం. వ్యక్తిత్వాన్ని విజయవాడకోటికృషిచేసేవాడు. వ్యక్తిత్వాన్నిఅభిప్రాయ సమన్వయంకోసంవిడిచిపెట్టినప్పుడు ఆయన పేరు స్మరిస్తే అట్టి పరిస్థితి కలుగకుండా ముందు తరాలవారు ఆదర్శప్రాయమైనది.

శ్రీ ఎస్. మహేంద్ర (డెమొక్రాట్ ఫ్రంట్): నెల్లూరు జిల్లాలో పేద ప్రజల తరఫున ధనిక వర్గాలలో పోరాడిన నాయకుడు. వర్గీయ సుభాష్‌చంద్రబోసు హరిపుర కాంగ్రెసు తరువాత అధికమైన వర్గం వారు కాంగ్రెసు నుండి వెలివేసిన తరువాత శ్రీ బోసు నెల్లూరు వచ్చినపుడు ఇతర కాంగ్రెసు నాయకులను లెక్కచేయకుండా ఆ నాయకునికి అభంద స్వాగతం అభినందించాడు శ్రీ సుబ్బారెడ్డి. అసలు ఆయన రాజకీయ జీవితం తిరుగుబాటు కాంగ్రెసు వారిగానే ప్రారంభమైంది. అనేక సంవత్సరాలు నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గా ఉండేవారు. ఆయన అతి విశాల హృదయం కలవాడు. గత ఎన్నికల తరువాత కాంగ్రెసు సభా పక్ష నాయకత్వానికి కొంత మంది పోటీ చేయగా ప్రోత్సహించిన నాయకత్వ పోటీ నుంచి తప్పుకొని, నాయకుడుగా ఎన్నికైన శ్రీ బ్రహ్మానందరెడ్డికి సంపూర్ణ సహకారం అందచేయడంలోనే ఆయనవిశాలహృదయం వ్యక్తమవుతున్నది. ఆంధ్ర రాష్ట్రాన్నిశ్రీ ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఆయన మరణం గొప్పలోటు కలిగించింది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి: (సహకార మంత్రి) : ఆయన మృతి నుండు ఒక్క నాలుగు రోజులు ఆయన ప్రక్కనుండి ఆయన పడుతున్న బాధ చూస్తే నాకే ఎంతో బాధ కలిగింది.

త్యాగమూర్తి, నిష్కళంక చరితుడు. ఎంతటి శత్రువుకైనా మన్నించే ఉదాత్త స్వభావం గల విశాల హృదయుడు. నీతి నిజాయితీ గల నాయకుడు. ఆయన జీవితం ముందు తరాల వారికి ఆదర్శప్రాయమైంది.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (కాం) 25 సంవత్సరాలు వరుసగా నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గా పని చేయడం సాధ్యమయిందంటే పని కాదు. ఆయన మునిసిపల్ రాజకీయాలలో ఉన్నప్పటినుంచి నాకు స్నేహితుడు.

శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ (కాం) సహనం నీకు కలవాయకుడు. పేద ప్రజలకు అండగా ఉండిన గొప్పజనబాంధవుడు.

శ్రీ ఎన్. ఆర్. అప్పారావు (కాం): శ్రీ ఎ. సి. తాంటి వ్యక్తులు మామూలు జీవితంలోనే గాక రాజకీయజీవితంలో కూడా అరుదుగా కనిపిస్తారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (డెమొక్రాట్ ఫ్రంట్): నెల్లూరుజిల్లా ఏకైక నాయకుడుగా అనేక సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్రవహిస్తున్నారు. నిష్కపట స్వభావం కలవాడు. రాజకీయంగా ఆయనతో విభేదించినవారికి కూడా ఎప్పుడూ చెడు తలపెట్టేవారు కారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (ప్రభుత్వ ముఖ్య సచేతక్) మంత్రిగా ప్రజానాయకుడు గాను అందరి మన్ననలు పొందినవాడు.

శ్రీ కె. అంజనారెడ్డి (ఇం): శ్రీ సుబ్బారెడ్డి ధీరోదాత్తుడు. ధీశాలి. ధైర్యశాలి. తాను నమ్మిన సిద్ధాంతానికి పాటుపడి దాన్ని అమలుచేయు సిద్ధపడినవాడు. అతనంటే శత్రువులకు సింహస్వప్నం. ఆంధ్రదేశానికి ఆయన మృతి తీరని లోటు.

శ్రీ కట్టారి మునుస్వామి: (డెమొక్రాట్ ఫ్రంట్)*"ఆయన మా నెల్లూరు జిల్లావాసి. మా మండలం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ప్రముఖుడు. ప్రభుత్వ ఉత్తర్వులను లక్ష్యం చేయకుండా ప్రజాపనులకోసం పని చేసిన వ్యవహారకర్తయిన. రాజధానిలో పుట్టకురుపు అనువత్రికి ఆయన పేరు పెట్టాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్): హైదరాబాద్‌కు సెప్టెంబర్ చెడ్డ మాసంలాగా కన్పిస్తున్నది. పలుగురి మృతికి సానుభూతి తెలుపవలసివచ్చింది. ఆయన చేసిన పనులు చిరస్మరణీయాలు.

మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు పెడుతప్పిదం

— బలరాజ్ మధోక్ ప్రకటన

అహమ్మదాబాద్, సెప్టెంబరు 21. తమ పార్టీ అధికారవిధానానికి భిన్నంగా జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మధోక్ నేడొక ప్రకటనచేస్తూ మిశ్రమ ప్రభుత్వం విషయమై యిప్పుడు జరుగుతున్న ప్రయోగం పెద్ద తప్పిదమని అభివర్ణించారు.

రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలకు మద్దతు ఇవ్వాలనీ, తద్వారానే ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతుందనీ విస్తృత జనసంఘం కార్యవర్గం ఒక ప్రకటన జారీ చేసింది.

ఉత్తర అహమ్మదాబాద్ జానియర్ చేంబర్‌లో నేటి సాయంత్రం శ్రీ మధోక్ ప్రసంగిస్తూ వివిధ రాజకీయ ఒత్తిడుల కారణంగా మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడటం ఒక పెద్ద తప్పిదమనీ, దీనివలన కమ్యూనిస్టులకు ఒక పెద్ద బాధ్యత అప్పగించబడిందనీ చెబుతూ, 1962 నాటి కమ్యూనిస్టు వ్యతిరేక వాతావరణం దేశంలో తిరిగి ఏర్పడాలని స్పష్టంచేశారు.

'భారత ప్రజాస్వామ్యం భవిష్యత్తు' అనే అంశంపై శ్రీ మధోక్ ప్రసంగించారు. ఆయన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ తాను రాజకీయ వేత్తగా గాక, విద్యావేత్తగా మాట్లాడుతానని అన్నారు. తమకు పెద్ద బోయ్యే కొన్ని విషయాలు తమ పార్టీ కర్తలతో సహకరించలేదని జన సంఘ అధ్యక్షుడు అన్నారు.

భారత దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలో పట్టుపట్టైన విభిన్న భావధారల కల పార్టీలు తేలకపోవటం, ఎన్నికలలో డబ్బు వెచ్చించ, పక్షమవైన సిద్ధాంతాలు లేకపోవటం వంటి కొన్ని లోపాలు వున్నాయి. ఇటీవలి సాధారణ ఎన్నికల తరువాత పరిస్థితి మరీ క్షీణించింది. కాంగ్రెసు పార్టీ క్షీణించిపోతున్నది. దీని స్థానాన్ని అక్రమించిన స్థోమత మరే ఇతర పార్టీకి లేదు. తత్ఫలితంగా దేశంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. అని శ్రీ మధోక్ అన్నారు.

దేశంలో సైనిక నియంతృత్వం ఏర్పడే విషయం ఆయన ప్రస్తావించి, దేశం సువిశాలంగా వుండటంచేతనూ, సైన్యం చేతకత్తి ప్రభావితమైనది కావటంచేత ఆ ప్రమాదంలేదని అన్నారు.

నెల్లూరు పౌరుల విషాదం

దుకాణాల మూసివేత

నెల్లూరు, సెప్టెంబరు 20 : ఆంధ్ర ప్రదేశ్ హోంమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మృతిపట్ల సంతాపసూచకంగా నేడు నెల్లూరుజిల్లా ప్రజలకు శ్రీ సుబ్బారెడ్డి మృతి తీరనిలోటు కలుగజేసింది.

నెల్లూరు 'సింహపురి'గా పేర్కొనబడినందున, "నెల్లూరు సింహం ఇకలేదు అని, పౌరులు విలపించారు. పౌరజీవితం స్తంభించిపోయింది.

మద్రాసునుంచివస్తున్న శ్రీ సుబ్బారెడ్డి భౌతికదేహంకోసం పట్టణ ప్రజల తండోపతండాలుగా సమీకరిస్తున్నారు. ఆయన భౌతికకాయాన్ని ప్రజల దర్శనార్థం స్థానిక వి. ఆర్. కళాశాలలో రేపు మధ్యాహ్నం వరకు వుంచుతారు.

భారత దేశము: ఆసియా రాజ్యాలు

సుదూర భవిష్యత్తులో భారత్ ఆసియా రాజ్యాలకు నాయకత్వం వహించగలదని ఎవరూ అనుకోవటంలేదు. కాని భారత్ ఆసియాలో ఒంటరిదై పోవటంలేదు కదా? అనే ప్రశ్న అందరి మనస్సులను కలచివేస్తున్నది.

భారతీయులు ఎన్నో సమస్యలు ఉన్నాయి. చైనా పాకిస్తాన్‌లతో ఇబ్బందులు ఉన్నాయి. దేశం యొక్క దృష్టి కూడా చెదరి ఉన్నది. జపాన్ విస్తృతంగా ఉన్నది. ఇటువంటి భారతదేశం దక్షిణ

చిత్రసమీక్ష :

మంగళంపంతులు

మైత్రివలా విరుస్తుంది. మిత్రుల మధ్య పేదగొప్ప అనే విభేదాలుండవు. స్నేహబంధం విడదీయరానిది, అయితే అన్నింటి కన్నా కర్తవ్యనిర్వహణ ప్రధానమన్న విషయం ఆధారంగా తీసిన ఆదర్శ పరిశోధక, వ్యంగ్య చిత్రం ముగ్గురు మిత్రులు.

రాము బీదవిద్యార్థి. శంకర్ చదువుకున్న నిరుద్యోగి. భాను చదువుకున్నవాడు, ఎంచక్కనివాడు. వీరి మధ్యనున్న మైత్రి వీర్పడింది. తన చెల్లెలు పెళ్ళి నిమిత్తం వెళ్ళిన శంకర్ నిద్రిత పరిస్థితుల్లో ఒకపాత్యావేరంలో చిక్కుకుంటాడు. పోలీసులు తనను పట్టుకుంటారనే భయంలో వాళ్ళకు దొరకకుండా తప్పించుకుంటూ, నేరస్థుల ముఠాను వెదికే ప్రయత్నంలో పుంటూ అనేక సాహస కృత్యాలు చేస్తూవుం గాడు. సి.ఐ.డి. ఆఫీసర్‌గా నియమింపబడిన భానుకు తన మిత్రుడు శంకర్‌ను పట్టుకొనే బాధ్యత వప్పగింపబడుతుంది. కర్తవ్య నిర్వహణే ప్రాముఖ్యమిచ్చేభాను, శంకర్‌ను పట్టుకొనడానికే ప్రయత్నిస్తాడు. కాని చివరకు అసలు హంతకులను పట్టుకుంటాడు. దీనికి రామూ, శంకర్ కూడా పరోక్షంగా భానుకు తోడ్పడతారు. శంకర్‌పై అభియోగం తొలగిపోతుంది. ముగ్గురు మిత్రులు మళ్ళీ కలుసుకుంటారు. (ఈసారి జంటలతో)

చిత్రంలో నాగేష్ మొదటి నుంచి చివరి వరకు తన హాస్యంతో ప్రేక్షకులకు మంచి వినోదం కలిగిస్తాడు. చిత్రంలో కావలసినంత స్టంటు కూడా పెట్టడంతో జనసామాన్యాన్ని మరింత ఆకర్షిస్తుంది. ఇంకా యీ చిత్రంలో రవిచంద్రన్, జయశంకర్, ఎల్. విజయలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, పండరీబాయి, మాధవి ప్రభృతులు నటించారు.

నిర్మాణం బాలన్‌పిక్చర్, వాసుదేవ పిలిమ్స్ సమ్మిళిత నిర్మాతలు: వి.కమలసింహ. కృష్ణ. దర్శకత్వం: జంధ్యాల, పాటలు, మాటలు: శ్రీశ్రీ, సంగీతం: ఎస్. ఎస్. మల్లయ్యనాయుడు, బాబూరావు, ఎడిటింగ్: వేమూరి అంకిరెడ్డి, ఫోటోగ్రఫీ: కర్ణన్, ఆర్ట్: వరదన్. విడుదల శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్. మూడు గంటల సేపు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని కలిగించే యీ చిత్రం ప్రస్తుతం విజయవాడ జైహింద్ టాకీస్‌లో ప్రదర్శించ బడుతోంది.

—గాంధీ

'అగ్గిదొర'లో రాజారెడ్డి

ఆనీ-ఇనీ-అన్నీ

కృష్ణమ్మపాత్రలో చిత్రంలో ఒక దృశ్యం

సినిమాలలో 'సెక్సు' తగ్గాలి

శ్రీ బి. యస్. అనుభవాలు

తమ చిత్రాలవల్ల ప్రజల అభిరుచులు మారుతున్నవని ప్రఖ్యాత దర్శకుడు శ్రీ బి. యస్. రెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ అన్నారు.

శ్రీ బి. యస్. రెడ్డి రంగులరాట్నానికి యీ ఏడాది ప్రాంతీయ ఉత్తమచిత్రంగా బహుమతి వచ్చింది. శ్రీ బి. యస్. రెడ్డి ప్రేక్షకుల అభిరుచులు కళాత్మకదృక్పథం రెండిటి మేళవింపు అవసరమేకాని, విలువలు దిగజారిపోరాదని అన్నారు.

తెలుగు చిత్రాలపై 'సెక్సు' ప్రభావం అధికమైపోతున్నది. అయితే సెక్సు ఎంత యెక్కువగా, నృత్యగీతాదులలో మనచిత్రాలు గుప్పించుచున్నప్పటికీ కొన్నిచిత్రాలు విజయవంతం కాలేకపోడాన్నిబట్టి రానురాను ప్రజల అభిరుచి యీ సచ్చిగ్రంగారదృశ్యాలపై తగ్గు అన్పడని భావించవచ్చునని శ్రీ బి. యస్. రెడ్డి అన్నారు.

'సెక్సు' అప్పీలును కేవలం బాక్సాఫీసు దగ్గర చిత్రం విజయవంతం కావాలని ప్రవేశపెట్టడం అనుచితమనే యీ ప్రఖ్యాత దర్శకుడు భావిస్తూ, ప్రజల మనస్తత్వంపై యీరీతి చిత్రాలవల్ల చెడిపోయే ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

ముఖ్యంగా చిత్రాలు ఆబాలగోపాలమూ చూస్తారు కనుక, 'సెక్సు' పాలు ఎక్కువ అయితే పిల్లలు అపమార్గం ప్రమాదం వున్నదని అయిన హెచ్చరించారు.

"ప్రజలను అధికాంశం ఆదరించేటందుకు 'గ్లామర్'ను పోషించడం జరుగుతున్నది. ఈ విధంగా హీరోహీరోయిన్లు అంటే ప్రజలకు ఆరాధ్యదైవాలుగా మారిపోతున్నారు. శంకరాభరణం చేసిన సినిమాలపై నైతిక బాధ్యత పడ్డదని, సినిమాలు సమాజ నైతిక విలువల స్థాయి పెంపుదలకు కృషిచేయాలని యీ దర్శకుడు అన్నారు.

'బెంగాలీ'లోకి హిందీ తారల ప్రవేశం

దిలీప్‌కుమార్ భార్య సైరాబానో హిందీ చిత్రాలలోనే నటిస్తుందా ? లేదా అని కనుబొమలెగరవేసినవారున్నారుకాని, ఆమె బెంగాలీ చిత్రాలందుకూడా మోజు చూపుతున్నది. హిందీచిత్రాలనేకంలో ఆమెకు వేషాలున్నాయి. ఏరికి తక్కువ అయినా అమె బెంగాలీ చిత్రాలలో నటించనని వచ్చిన అవకాశంపై "ఆలోచిస్తున్నాను.నటించాలిఅనేలనుకుంటున్నాను" అని చెప్పింది. భాష విషయంలో యిబ్బంది కాదా ? అని ఒక విలేకరి ప్రశ్నించగా, నేను భాష త్వరగానే నేర్చుకుంటాను అని ఆమె చెప్పింది.

రాజేంద్రకుమార్ 'బెంగాలీ' ప్రవేశం

"హోటిదినోదివి" అనగా నటి వినోదిని అనే బెంగాలీ చిత్రంలో హిందీ చిత్రాల కథానాయకుడు రాజేంద్రకుమార్ నటించనున్నాడు. శ్రీమతి ప్రజాతి భట్టాచార్య యీ చిత్రానికి ప్రొడ్యూసర్, కథానాయకురాలుకూడా. అయితే రాజేంద్రకుమార్ బెంగాలీ లేఖరుని వేషమే వేయనున్నాడు.

చలన చిత్రోత్సవాలకు "చిన్న" చిత్రాలు

సెప్టెంబర్ 17 నుంచి 24 అక్టోబరులోని "కోర్కెల"లో జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు పూనాలోని ఇండియన్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో నిర్మించిన మన ప్రాంతీయ భాషలలో చిత్రం ఎన్నికైనది. ప్రపంచ ప్రజాదరణకు నోచుకున్న చిత్రం 'వాసు' తీయబడ్డ చిత్రం కూడా టోక్యోలో జరిగే చలనచిత్రోత్సవాలకు ఎన్నికైంది.

కట్ ఏ రోజుకు ఎవరు కిహీరో

ఎప్పుడు ఎవరు ఎక్కడ అనే హీరో చిత్రాన్ని నిర్మించుటకు పూనుకున్నారు. హీరోగా రావి శివచిత్రంలో అతిరథమహారథులైన నటశేఖరులు వెండి తెరపైనుండి పుంజీవనిత్రం అనిపించేటట్టు డైరెక్టర్లను కూడా సెట్లమంచి బయటకు పంపించి వేశారు.

అక్కడ హీరో గోనిదీయ యీ చిత్రానికి దర్శకుడు. లూస్‌తారా స్టూడియోలో యీ నిన్నటి చిత్రానికి పీలవైన సెట్ ఒకటి వేశారు. ఈ సెట్‌పై జరుగు తున్న "ఇనీ" అంతా నిరూడంగా వుంచు తున్నారు. ఇందులో ధర్మేంద్ర, జబితా, కొత్తనటి "ఆశా"లు నటిస్తున్నారు. ధర్మేంద్ర పోలీసు అధికారి. జబితా తండ్రి భూపీఅయిపోతాడు. అదీ కథ. కల్యాణజీ - ఆనంద్‌జీలు సంగీతం. ఇందులో ధుమార్, హెలెన్, అనితోసేనీ, మోహన్, చోటీలు నటిస్తున్నారు.

'ఇజ్జత్'లో జయలలిత

ధర్మేంద్రతోపాటు కథానాయికగా జయలలిత నటిస్తున్న హిందీచిత్రం "ఇజ్జత్"కు రెండు పాటలు చిత్రీకరణ జరిగింది. ఈ రెండు పాటలను శ్రీ టి. ప్రకాశరావు దర్శకత్వంలో జయలలిత, ధర్మేంద్రలపై చిత్రీకరించారు.

ఇందులో ధర్మేంద్ర ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. ఒకటి ఆదివాసియువతికొడుకు వేషం. రెండవది గొప్పింటి బిడ్డవేషం. ధర్మేంద్ర తండ్రిగా యీ చిత్రంలో బలరాజ సహానీ వేషం వేస్తున్నాడు. బలరాజ సహానీ ఒక ఆదివాసియువతితో సంబంధం పెట్టుకుంటాడు. ఆమె గర్భవతి అవుతుంది. కాని అతనుఆమెను నిరాకరించి మరొక సాటి గొప్పింటి యువతిని పెళ్ళాడుతాడు. ఆదివాసి యువతి కుమారుడుగా ధర్మేంద్ర ప్రతీకారవాంఛతో బయలుదేరుతాడు. అదీ కథ.

'అడవిదొంగ'లో ఎ. ఎన్. ఆర్, వాణిశ్రీ

'ప్రతీకారం'లో చంద్రకళ

"రామ్ ఔర్ శ్యామ్" నిర్మాతలతో వైజయంతీమాల 'వివాహం' పూర్తి

'రాం ఆవుర్ శ్యాం' చిత్రంలో వైజయంతిమాల స్థానానికి సహిదాను ఏర్పాటు చేసిన దరిమిలా ఏర్పడిన వివాదం ఎప్పుడు పరిష్కారమైనట్లు నాఫెనీ విలేకరి వ్రాస్తున్నారు. వైజయంతిమాల విజయా ఇంటర్ నేషనల్ పిక్చర్స్ పక్షాన అడిగి తంచిత్తిన యీ వివాదాన్ని నటి వెస్టర్నీ యుండియాస్ సినీఎంప్లాయిస్ యూనియన్‌కు సమాఖ్యకు ఫిర్యాదు చేసింది. బొంబాయి తారం ఫిర్యాదులకు వ్యవహారాలకు యీ సమాఖ్య వారే పరిష్కార యత్నాలు చేస్తారు.

ఈ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కృష్ణగోపాల్‌ను రాం ఆవుర్ శ్యాం నిర్మాత సంప్రదించి పులద్వారా పరిష్కారానికి ప్రయత్నించి యుండి పరిష్కరించారని యీ విలేకరి వ్రాస్తున్నారు.

దరిమిలా శ్రీ నాగిరెడ్డి ఫెడరేషన్‌ను, శ్రీమతి వైజయంతీమాలను యిచ్చేటందుకు గాను లక్ష రూపాయలు చెక్కును ఇచ్చారని, శ్రీగోపాల్కృష్ణ యీ 'వివాదం' యిక పరిష్కారమై పోయిందని ప్రకటించారని తెలుస్తోంది.

వైజయంతిమాలను మొదటి నియమించి, దరిమిలా సహిదాతెహిమాన్‌ను నియమించారని, దానిపై యీ వివాదం తలెత్తిందని పేర్కొనబడ్డది.

"ముగ్ధ పాప"

శ్రీరాజప్రభుద్వారాలు "ముగ్ధపాప" అని సాంఘిక చిత్రాన్ని విజయగార్డెన్స్ స్టూడియోలో నిర్మిస్తున్నారు. ఇప్పటికి 5 పాటలు రికార్డు చేయబడినవి. దాదాపు చిత్రం పూర్తి కావచ్చింది. రచన: శ్రీ ఆరిసెట్టి, కూర్పు: పి. హరిరావు, సంగీతం: కె. వి. మహదేవన్, పాటలు, సంభాషణ: కె.వి. రావు. కథ, డైరెక్షన్: కె. యస్. గోపాల్కృష్ణన్.

'అనుమానం - పెనుభూతం'

కె. సి. ఆర్. ఫిలింస్‌వారు "అనుమానం - పెనుభూతం" విజయుడుగా మారి విడుదల అవుతుందని తెలుస్తోంది. రచన: ఆరిసెట్టి, కూర్పు: ఎమ్. బాబు, సంగీతం: కె. వి. మహదేవన్, సౌర్యం, నిర్మాణ: కె. యం. నాయుడు, నిర్మాత: కె. పద్మనాభరెడ్డి, దర్శకత్వం: కె. యస్. గోపాల్కృష్ణన్.

'నెఫ్రా' నాటక పరిషత్

రాబోవు జనవరి మొదటి వారంలో నెల్లూరు సెంట్రల్ థియేటర్స్ ఆధ్వర్యంలో అఖిలాంధ్ర నాటకపోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేయబడునని తెలుస్తోంది.

అంతులేని హంతకుడు

నటుడు ఎం. జి. రామచంద్రన్, ఎం. ఆర్. రాధా, నాగేష్, బి. సరోజాదేవి, గీతాంజలి ప్రధాన భూమికలు నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర ఫిలిం ఆర్ట్స్‌వారు నిర్మించిన అన్నే ఫిలింస్ వారి తెలుగు చిత్రం 'అంతులేని హంతకుడు'కి మాటలు శ్రీకోపల్లి కృష్ణారావు, పాటలు శ్రీ వద్దాది, సంగీతం శ్రీ కె. వి. మహదేవన్ సమకూర్చారు. దర్శకుడు శ్రీ ఎలయస్సీ సుబ్బారావు నిర్వహణ: రమణాలయ. జి. పి. నిర్మాత: శ్రీ కోపల్లి కృష్ణారావు.

సహిదాన్ సహిదా రావ్

శ్రీ కృష్ణ, ఫిలింస్‌వారు నిర్మించబోయే, స్వర్గ, ప్రేమ, హాలిని, జనవరిలో "సహిదాసహిదా రావ్" చిత్రాన్ని ఆస్ట్రేలియన్ ఫిలింలో హిందీలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు భర్మన్, సంగీతం ఎ. పి. సిద్యూర్.

'అగ్గిదొర'లో భారతి

అత్తగారు-కొత్తకోడలు

కల్పన చిత్రవారు "అత్తగారు-కొత్తకోడలు" పేరిట ఒక చిత్రాన్ని నిర్మించే సన్నాహాలలో ఉన్నారు. కథానాయకుని భూమికను పోషించేందుకు కృష్ణను ఎన్నుకున్నారు. మిగిలిన నటీనటులను కూడా ఎన్నుకుని త్వరలో సెట్స్‌కు వెళ్ళనున్నారు. కథ, సంభాషణలు: పిచ్చెట్టి, సంగీతం: టి. కె. వెంకటేష్, కళ: ఎ. పూర్ణ, కెమెరా: యస్. వెంకటరత్నం, కూర్పు, దర్శకత్వం: అక్కినేని సంజీవరావు (అల్లుడు చేస్తే).

నవజ్యోతి ఫిలింస్

రోగడ "అనుగుబాలు", "ఎట్టుకుంటే ఎదేలు" చిత్రాలను ఆంధ్ర ప్రజానీకానికి అందించిన నవజ్యోతి ఫిలింస్ నిర్మాతలు శ్రీ సాంబశివరావు, శ్రీ వంజరం అను తృతీయుడు కలసికట్టగా నవీనకొత్త పంథాలో ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మించుటకు పూనుకున్నారు. ఒక కుటుంబానికి జరిగే అల్లరిగా, జీవన జ్యోతిగా, ఆదర్శ స్త్రీగా మెలగే ఒక భారత స్త్రీ అనుభవాన్ని దాటి చెప్పే ఉత్తమ కథా గమనం గల సాంఘిక ఇతివృత్తాన్ని అతి త్వరలో వెండి తెరపై కెక్కించే ప్రయత్నంలో నిమగ్నులైనారు. షూటింగ్ వరుసగా శరవేగంగా సాగుతోంది.

పెద్ద అక్కయ్య

కళాదర్శకుడు వాలి రూపొందించిన—జమీందారిణి అప్పపూర్ణమ్మ (జి. పరలక్ష్మి) ఇంటిసెట్‌లో కిందటి వారం, శ్రీ జేకే కంబైన్స్ వారి "పెద్ద అక్కయ్య" చిత్రానికి గాను ఏవీఎంలో నాలుగు రోజుల పాటు షూటింగ్ జరిగింది. జి. పరలక్ష్మి, కృష్ణకుమారి, ఛాయాదేవి, చంద్రమోహన్, రమణారెడ్డి, కోళ్ల సత్యం, మోదుకూరి సత్యం పాల్గొన్నారు. గుమ్మడి, వాణిశ్రీ, హరనాథ్, విజయ లలిత, కాకరాల, కె. వి. చలం తారాగణంలో మిగిలిన ముఖ్యులు. కె. పి. కొట్టారకార కథకు పిసెట్టి సంభాషణలు రాశారు. సంగీతం: ఘంటసాల, దర్శకత్వం: టి. ఏ. సుబ్బారావు.

పూలరంగడు

అబ్బయ్యార్ వారి "పూల రంగడు" చిత్రం పూర్తి అయి, విడుదలకు ముస్తాబులు సంతరించుకొంటున్నది. నాగేశ్వరరావు, జమునశోభన్‌బాబు, విజయనిర్మల, పద్మనాభం గుమ్మడి, గీతాంజలి, చలం, అల్లరామలింగయ్య, రాధాకుమారి ముఖ్య పాత్రధారులు, కథ: ముళ్ళపూడి వెంకట రమణ, సంభాషణలు: ముప్పాళ్ళ రంగనాయకమ్మ, సంగీతం: యస్. రాజేశ్వరరావు, కెమెరా: సెల్వరాజు, కూర్పు: టి. కృష్ణ, దర్శకత్వం: అబ్బయ్య, నిర్మాత: దుక్కిపాటి మధుసూధనరావు, నవయుగ వారి ద్వారా విడుదల అవుతుంది.

'మోహన్‌కుమార్'



ఈ నెల 14 వ తేదీన వి. వి. విం. వారి కొత్త చిత్రం నిర్మాణ ప్రారంభోత్సవం సందర్భంలో తీసిన చిత్రం (ఎడమనుంచి) రాజబాబు, రంగారావు, పద్మనాభం, జానకి, నాగభూషణం, యు. గన్నంగారు, సంగీతం, దర్శకుడు.

శంకరయ్య పొలంకోసం ఓ ట్రాక్టర్ కొన్నాడు

ఆలాగే మీరూ కొనుక్కోవచ్చు
కాని నేడే పొదుపు ప్రారంభించాలి
5/- రూ. తో చాలు
యూకోబ్యాంకుతో మీరు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడానికి
యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: కలకత్తా
ASP/UCO—23/67

ఇప్పుడు ఈ అధునాతన ప్యాకెట్టులో వస్తున్నవి...
మీకిష్టమైన
గోద్రెజ్ షేవింగు సబ్బులు

శ్రేష్ఠమైన గోద్రెజ్ సబ్బుల పరంపరనుండి మీకిష్టమైనది యెంచుకోండి...ఇప్పుడు సొగసైన పెట్టెల్లో వస్తున్నవి. గుర్తుంచుకోండి, గోద్రెజ్ షేవింగు సబ్బు పుష్కలంగ చెదరని నురుగునిస్తుంది. ఆ నురుగు తడియారకుండ, మీరు త్వరగా, సున్నగా వీరం చేసుకోడానికి తోడ్పడుతుంది. ఎక్కువ కాలం వస్తుంది కూడా!

త్వరపడండి
ఈ ప్రత్యేక బహుమతి సరఫరున్నంతవరకే!

గోద్రెజ్ గోద్రెజ్ షేవింగు సబ్బులు వాడండి
...అప్పుడు తలు వేసుకుంటూ గర్వం చేసుకుంటారు!

ఎక్కడ రంగు కావలెనో అక్కడ
ఏషియన్ పెయింట్స్
అపోలైట్ సింథెటిక్ ఎనామెల్
• అత్యధిక ఆవరణకు సరిపోతుంది
• వేగంగా ఆరిపోతుంది
• 30 ఆకర్షణీయ రంగులలో గలదు
• సర్వవిధోపయుక్తమైన రంగులు
• బాహ్య ఉపయోగమునకు దివ్యమైనది
• చాలాకాలం నిలవుండును



అత్యధిక ఆవరణకు సరిపోతుంది

ఉచిత బహుమతులు పొందండి!

రాజమండ్రి గోదావరి పుష్కర ఎగ్జిబిషన్‌లో

చాంపియన్ పెన్

స్టాలుకు (నం. 9 స్టాలు) విజేత చాంపియన్ పెన్ కొన్న ప్రతి ఒక్కరికి ఒక ఇంకు ఫిల్లర్, ఒక బహుమతి కూపను ఇస్తాము. ఎగ్జిబిషన్‌అఖరురోజున ప్రైజ్ డ్రా కలో ప్రతి బహుమతులు ఇవ్వబడును.

1. రాలీ సైకిలు
2. ఉషా కుట్టుమిషన్
3. సోఫాకమ్‌బెడ్
4. శ్రీ వెంకటేశ్వరస్వామి వెండిఫోటో ఫ్రేము
5. స్టెయిన్ లెస్ స్టీలు నీళ్ళడేగ
6. కలకత్తా సిల్కు చీర
7. పడక కుర్చీ
8. కుర్చీ
9. స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ జగ్
10. చాంపియన్ పెన్ మినిపెన్ను, బాల్ పాయింట్ పెన్ను సెట్టు

పుష్కర ఎగ్జిబిషన్ వున్నంత వరకేమోకి అవకాశమున్నది. ఇంతమంచి అవకాశాన్ని పోగొట్టుకోకండి! నేడే చాంపియన్ పెన్ స్టాల్లో పెన్ను కొని మీబహుమతి కూపన్ పొందండి!

తయారు చేయువారు :

గుజరాత్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్

4—1—704 జాపీబాగ్ రోడ్డు, హైదరాబాదు

Kiran

బెంగాల్ లాంపు

పొదుపునకు .... ప్రకాశవంతంగా, పరిశుభ్రంగా చిరకాలం, పొదుపుగా పనిచేసే లాంపు ఎల్లప్పుడును వాడండి.

బెంగాల్ లాంపు ఇండియాలో శ్రేష్టమైనది.

బెంగాల్ కాయిల్, కాయిల్ లాంపులే ఎల్లప్పుడు వాడండి. నమ్మకమైనవి

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగు ఏజెంటులు :

జి. ఏ. వరదరాం & కంపెని,

11 4 358/2, లకడికాపూల్, హైదరాబాద్—4 A P

రాజమండ్రి పుష్కరాల ప్రదర్శనములో మా నెం. 106 & 107 స్టాలుకు విచ్చేయండి.

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:

మే॥ స్టాండర్డ్ ఎలక్ట్రిక్ కంపెనీ, పాస్పోర్టు రోడ్, విజయవాడ. (ఎ. పి.)

అమ్మకము

టి.వి.ఎస్. బాడి— 1960 మోడల్— ఫోర్స్ అమ్మకమునకుసిద్ధముగానున్నది. Contact: Phone No. 270, Door No 25. Mission Street, Pondicherry-1

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు

నైజాం సుగర్ ఫాక్టరీ బిల్డింగ్స్, హైదరాబాద్—4

టెండరు నోటీసు నెం H. T. 2

తాడేపల్లిగూడెంవారు, చుట్టు ప్రక్కలనున్నతేది 25 నవంబరు 1967 నుండిగాని లేక తరువాత నిర్ణయించబడు మరొక తేదీ నుండిగాని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి స్టోరేజి గోడవునువద్ద, ఆహార ధాన్యములను లోడింగు, అన్‌లోడింగు మరియు రవాణా పనులు నిర్వహించుటకు కంట్రాక్టర్లను నియమించుటకై రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారిచే సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

నిర్ణీత ఫారములోగల (యితరులకు మార్చకూడని) టెండర్లు సెట్టు ఒకటికి రు. 5 (అయిదు రూపాయలు మాత్రము) మనియార్డరువ్వారా చెల్లించి (తిరుగుబడు రాదు) పొంది, భర్తీచేసి ది రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి 23—10—67 తేదీన సా. 5—30 గంటలలోగా చేరునట్లు పంపవలెను. ఆ టెండర్లతో, రీజనల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్‌ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌వారిపేరు మీద యే షెడ్యూల్డు బ్యాంకు మీద గాని పొందిన రు. 1000 డిమాండ్‌డ్రాఫ్టును, ధరావత్తు క్రింద జతపరచి పంపవలెను. ధరావత్తు సొమ్ము పంపని టెండర్లన్నీ, షరతులలో కూడిన టెండర్లన్నీ నిరాకరింపబడవు. విజయము పొందిన టెండరరు సెక్యూరిటి క్రింద రు.6000 చెల్లించవలెను. టెండరరు ఈ మొత్తములో 50% మొత్తమును టెండరు అంగీకరించబడినట్లు రాతపూర్వకముగా తేదీ జారీచేసిన వెంటనే ఒక వారంలోగా చెల్లించి మిగిలిన 50% మొత్తమును తన కంట్రాక్టునకు సంబంధించి, ఆమోదింపబడిన బిల్లులనుండి 5% మొత్తము తగ్గించుకుని పద్ధతిన కూడా చెల్లించవచ్చును.

టెండరరు పనిని డిపోకు సమీపమున వెళ్లి, అప్చుట లోడింగు మరియు అన్‌లోడింగునకు సంబంధించి పనుల వివరములన్నియు తమ స్వాధీనములోకి తెలుసుకొనగోరవలెనని. టెండరు ఫారములు 25 సెప్టెంబరు 1967 నుండి 18 అక్టోబరు 1967 వరకు ఆఫీసు వేళలలో, రీజనల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు డిస్ట్రిక్టు మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాజేశ్వర్లిగూడెం వారినుండి పొందవచ్చును.

తేది 18 అక్టోబరు 67 తరువాత టెండరు ఫారములకై పంపబడు దరఖాస్తులు అంగీకరింపబడవు. కాబట్టి టెండరర్లు, టెండరు ఫారములు ముందుగానే కొని, కంట్రాక్టు షరతులు మరియు నిబంధనలను చక్కగా తెలుసుకొన గోరబడెనైనది.

మణిపూర్ శాసనసభ సమావేశం వాయిదా

—చీఫ్ కమిషనర్ చర్య

ఇంఫాల్, సెప్టెంబర్ 21: నేడిక్కడ ప్రారంభం కావలసివున్న రాష్ట్ర శాసనసభ సమావేశాన్ని మణిపూర్ చీఫ్‌కమిషనర్ శ్రీ బలేశ్వర ప్రసాద్ వాయిదా వేశారు.

మణిపూర్ ప్రచారశాఖాధికారి గత రాత్రి ఈ విషయాన్ని ఫోనుద్వారా పత్రికా విలేఖరులకు తెలియజేశారు. శాసనసభ అక్టోబరు అయిదవ తేదీన సమావేశమవుతుందని ఆయన చెప్పారు. ప్రస్తుత సమావేశాన్ని వాయిదా వేయడానికిగల కారణాలను ఆయన పేర్కొనలేదు.

ఇదిలా వుండగా చీఫ్ కమిషనర్ తన నివాసంలో రాష్ట్రమంత్రులతో నిన్న చర్చలు జరిపారు.

సభాపతి శ్రీ సలాంతోంబీసింగ్, ఐక్య ప్రతిపక్ష సంఘటన నాయకులు చీఫ్ కమిషనర్ చర్యపై వ్యాఖ్యానించడానికి వెంటనే లభ్యంకాలేదు.

సభాపతి తోంబీసింగ్, ఉపసభాపతి చౌబా సింగ్‌లపై అధికార పక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని శాసనసభ అసలు నేడు పరిశీలించవలసి వున్నది.

ఐక్య ప్రతిపక్ష సంఘటన నాయకుడు శ్రీ తోంబీసింగ్, ఉపనాయకుడు శ్రీ అచ్చాసింగ్‌లు నిన్న సాయంకాలం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు రాము చిన్ కమిషనరును కలుసుకోవలసివున్నామని తమ పక్షం మెజారిటీ స్థానంలో వున్నట్లు, సంప్రదాయాన్ని పాటించే స్థితిలో వున్నట్లు చెప్పబోతున్నామని తెలిపారు.

మొన్న జరిగిన ఐక్య సంఘటన శాసన సభా పక్షం సమావేశంలో తనను నాయకుడుగాను, శ్రీ అచ్చాసింగ్‌ను ఉపనాయకుడుగాను ఎన్నుకొన్నారని శ్రీ తోంబీసింగ్ చెప్పారు. అయితే పదవులను స్వీకరించరాదని తాము నిర్ణయించుకొన్నామన్నారు. మంత్రులుపేర్లను ఇంకా ఖరారు చేయలేదన్నారు.

అధికార పక్షంపై నేటి సమావేశంలో అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొనితీరవలసి ప్రతిపక్షంకూడా నిర్ణయించుకున్నది. ఎనిమిది మంది కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ లు బల్లలు గూర్చి ఐక్య ప్రతిపక్ష సంఘటనలో చేరిపోవడంతో 32 మంది సభ్యులు వున్న శాసనసభలో దాని సభ్యుల సంఖ్య 17 కు పెరిగింది.

మరొక అయిదుగురు కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ లు కూడా తమ పక్షంలో చేరబోతున్నారని. కొత్తమంత్రివర్గం ఏర్పాటు చేసే సందర్భంలో స్థానాలుమారిన కాంగ్రెస్ వాదులకు ప్రాముఖ్యం వుంటుందని వారుచెప్పారు.

మొన్నటి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 16 సీట్లను మాత్రమే సంపాదించుకున్నది. ఏడుగురు స్వతంత్రులను, ఇద్దరు నామినేటెడ్ సభ్యులను చేకూర్చుకొనడంతో శాసనసభలో దాని బలం 25 కి పెరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ కొయిరాంగ్ సింగ్‌కు, మాజీ ఎం. పి శ్రీ సలాంతోంబీసింగ్‌కు మధ్య విభేదాలు ఎన్నికలయిన వెంటనే పొడచూపాయి. శ్రీ కొయిరాంగ్ సింగ్ కాంగ్రెస్ శాసన సభా పక్షంనాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనడం ద్వారా ఆ విభేదాలను అప్పటికి సర్దుబాటు చేశారు. తోంబీసింగ్ నాయకత్వం పోటీనుంచి ఉపసంహరించుకొని సభాపతిగా ఎన్నికయ్యారు.

అయినా వారి విభేదాలు పూర్తిగా సమసిపోలేదు. సభాపతి, ఉపసభాపతి పదవులనుంచి వైదొలగవలసిందిగా శ్రీ తోంబీసింగ్‌ను, శ్రీ చౌబాసింగ్‌ను కాంగ్రెసు పార్టి పదేపదే కోరడంతో ఈవిభేదాలు తీవ్రమైనాయి. పార్టి కోర్కెలను పాటించడానికి, తోంబీసింగ్ చౌబాసింగ్‌లు నిరాకరించడంతో కాంగ్రెసు శాసనసభాపక్షం లగన్సు 16 సమావేశంలో వారిని పార్టీనుంచి బహిష్కరించింది.

తమ రాజీనామాలను నేరుగా కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి ఇదివరకే అందజేశామని తోంబీసింగ్ సెప్టెంబరు 13 న ప్రకటించారు.

ఐక్య సంఘటనలో చేరిపోతున్నామని కూడా వారు వెల్లడించారు.

హ్యూస్టన్‌కి రష్యా పరఫరాలు

చైనా ఆటంకాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 20: ఉత్తర వియత్నాంకు చైనా సరిహద్దులగుండా వచ్చే రష్యా సహాయాన్ని పెకింగ్ ఆటంకపరుస్తున్నందువల్ల, హనోయి నేరుగా, రష్యా చైనా సరిహద్దులదగ్గిర, ఆయుధాలు మున్నగు సహాయాలను తీసుకుంటున్నదని నేడు అమెరికన్ వర్గాలు అధికారికంగా వెల్లడిచేశాయి. ఉత్తర వియత్నామితో చైనాగుండా వచ్చే రష్యన్ సరుకులను రవాణా చేసుకుంటున్నారు అని జనరల్ హెర్షిన్ సెనెట్‌కు సమర్పించిన రహస్య నివేదికలో పేర్కొన్నారు.

—:o:—

పెకింగ్‌తో జకర్తా సంబంధాలు

ఆదరమాలిక వివరణ

జకర్తా, సెప్టెంబర్ 20: చైనాతో తమ సంబంధాలు తగ్గ తెంపులు జరిగినట్లు తాము భావించటం లేదని నిలుపుదల చెయ్యబడినట్లుగాభావిస్తున్నామని, విదేశాంగమంత్రి అదామాలిక్ ప్రకటించారు. అంతేగాక తగ్గ తెంపుల విషయంలో పెకింగ్ తొలివర్యవీసుకుంటే తప్ప తాము పూడుకోమని ఆయన అన్నారు.

25 మంది వాగ్విద్రోహుల అరెసు

షిల్లాంగ్, సెప్టెంబర్ 20 : అస్సాం పోలీసులు పొయినవారం 25 మంది నాగ విద్రోహులను అరెస్టుచేశారు. వారిని జైలులో పెట్టడం జరిగింది.

విజయవాడలో నేడిక్కడ

గాంధీనగర్ క్రికెట్ క్లబ్ విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 21: ఇటీవల జరిగిన గాంధినగర్ క్రికెట్‌క్లబ్ సర్వసభ్య సమావేశమునకు శ్రీ వై. వి. సుబ్రహ్మణ్యం గారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి డా. ఎ. గోవిందరాజులు నివేదిక సమర్పించారు. తరువాత యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించారు. విజయవాడ మున్సిపాలిటీ వారిని స్టేడియం అవశ్యకత నానాటికీ పెరుగుతున్నందున వెంటనే నిర్మాణము పూర్తి చేయవలసినదిగా కోరుతూ తీర్మానించారు. స్కూలు పిల్లలకు శిక్షణ ఇచ్చు నిమిత్తం ఆంధ్రా క్రికెట్ ఎసోసియేషన్ వారిని ఒక క్రికెట్ కాచింగ్ క్యాంపు ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఆలిండియా క్రికెట్ కంట్రోలు బోర్డు వారిని పాస్టు బవులర్సును పైకి తీసుకువచ్చే నిమిత్తము ప్రతిరాష్ట్రములోనూ ట్రయల్సును నిర్వహించవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

ఆ తరువాత నూతన సంవత్సరమునకు యీ దిగువ వారిని కార్యవర్గముగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ వై. వి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు: డా. డి. మోహన్‌దాసు, ప్రధాన కార్యదర్శులు: డా.ఎ. గోవిందరాజులు, సహాయ కార్యదర్శి: శ్రీ వై. వి. రమణమోహన్, యస్. సుదర్శనరావు, కోశాధికారి: యన్. ఆంజనేయశర్మ. సభ్యులు: యం.బ్రహ్మయ్య, ఎ. వెంకటేశ్వరరావు, యం. సుబ్రహ్మణ్యం, బి. యల్. నారాయణ, కె. వి. యస్. అప్పారావు.

జి. సి. సి. జూనియర్ క్రికెట్ పోటీలు

శ్రీ తంగిరాల వీర రాఘవయ్య స్మారక ట్రాఫీ కొరకు ప్రథమ జి. సి. సి. జూనియర్ క్రికెట్ టోర్నమెంట్స్ విజయవాడలో అక్టోబరు 5 నుండి జరుగుతాయి.

16 సం. ల లోపు వయస్సు గల వారందరూ పాల్గొనవచ్చును. యీ పోటీలు నాకౌట్ అవుట్ 45 వోవర్స్‌పై జరుగును. ఎంట్రీలు ము ంపు తేదీ సెప్టెంబరు 30. దరఖాస్తు ఫారములకు, పూర్తి వివరములకు, డా. ఎ. గోవిందరాజులు, కార్యదర్శి, గాంధినగర్ క్రికెట్‌క్లబ్, గాంధినగర్, విజయవాడ—3, కు వ్రాయవచ్చును.

రంజీ ట్రోఫీ క్రికెట్ :

హైదరాబాద్ మైసూర్‌ల పోటీ

సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 21: హైదరాబాద్, మైసూరు జట్లమధ్య రంజీట్రోఫీ క్రికెట్ పోటీ సెప్టెంబర్ 23, 24, 25 తేదీలలో యిక్కడ జరుగుతుంది.

హైదరాబాద్ జట్టులో కరీంఉల్‌హోక్, సంతోష్‌రెడ్డిని ప్రవేశపెట్టారు. జట్టులో ఈ క్రింది వారు వుంటారు:

ఎం. ఎల్. జయసింహ (కెప్టెన్) నటవుడీ నవాబు, అబ్బాస్‌అలీబేగ్, సయ్యద్ అబిద్‌అలీ, కృష్ణమూర్తి, వహీద్‌ఖాన్‌ఖాన్, హబీబ్ అహ్మద్, గోవిందరాజు పొడిర్‌మెహ్రా, ముంతాజ్‌హుస్సేన్, సంతోష్‌రెడ్డి.

సాంస్కృతిక విప్లవం మావో సెటుంగ్ పతనానికి దారి

మాస్కో రేడియో ప్రకటన: ఈ ఉద్యమానికి 50 లక్షలమంది బలిఅయినటు వివరణ

టోక్యో, సెప్టెంబరు 21 : చైనీస్ కమ్యూనిస్టు నాయకుడు మావో సెటుంగ్ సాంస్కృతిక విప్లవ సందర్భంలో మొత్తం 50 లక్షల మంది పార్టీ, ప్రభుత్వ అధికారులను, మేధావులను, కార్మికులను, కర్షకులను ఏరివేయడం కాని, నిర్మూలించడం కాని దోపిడీగోణ చేయడం కాని పదవుల నుంచి తొలగించడం కాని జరిగిందని మాస్కో రేడియో బుధవారం నాడు జరిపిన ప్రసారంలో పేర్కొన్నట్టు 'అసోసియేటెడ్ ప్రెస్' వార్త తెలిపింది.

పార్టి సంఘం సభ్యులు 180 మందిలో ముగ్గురింట రెండు వంతులు మంది దోపిడీగోణ చేయబడ్డారు. పొలిట్‌బ్యూరోలో సభ్యులు 31 మందిలో 23 మందిని తొలగించడం కాని, దోపిడీగోణ చేయడం కాని జరిగినట్టు ఈ ప్రసారంలో తెలుపబడింది.

సాంస్కృతిక విప్లవం సమాప్తం కావడానికి మరి 18 మాసాలు పడుతుందని మాస్కో తెలిపింది. అయిన అపజయాలు పేర్కొనుట్నప్పటికీ, సాంస్కృతిక విప్లవం మావో పతనానికి దారితీస్తుందని, చైనా భూభాగంపై అరుణభానుడు అస్తమించి నున్నాడని మాస్కో రేడియో ప్రకటించింది.

ప్రస్తుత పోరాటం బహుశా మావోచివారి పోరాటం కాగలదని, అయిన ఏ మాత్రం విజయం సాధించినా, అది అంతర్జాతీయమైనదే అవుతుంది.

మావోసెటుంగ్ సాంస్కృతిక విప్లవానికి వ్యతిరేకుల సంఖ్య పెరుగుతున్నదని, చైనాలో అధికార పోరాటం పక్షే సీదాగ అంతం వరకు తేలక పోవచ్చునని పెకింగ్‌నుంచి పోలిష్ పత్రిక విలేకరి ఒకరు వ్రాస్తున్నారు.

ఇటీవల చైనీస్ పత్రికలలో వెలువడిన వార్తలు ఈ పోరాటం త్వరగా ముగిసే అవకాశాన్ని గురించి పేర్కొనడం లేదని ఈ విలేకరి చెప్పారు.

రు. 20/— లకే ట్రాన్‌సిస్టర్

ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్, కో అపరేటివ్ పద్ధతిపింద రు. 20/—లకే లభించును. నేడేఆర్డరు పంపండి. Romer Agencies (AP-20) Box 1441, Delhi—6

హోమియోపతి

తలపాటములు, సర్వప్రకారపాటములు మూ 29 సంవత్సరముల అనుభవంగల అరువారూర్ ఇన్‌స్టిట్యూట్, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డా॥ శ్రీనివాసన్ DHS.DEH (పారిస్) డిప్లొమా, జర్మనీ, స్విట్జర్‌లాండ్ DDR గారిచేతయూ రుచేయబడినపాటములు—చలాతక్కువబీతాలు వివరాలకు: హనిమూన్ హోమియో ఇన్‌స్టిట్యూట్, 334 తంబుచెట్టివీధి, మద్రాసు—1

శ్రీ అనురూపా ఫిలిమ్స్

పేలాలపిట్ట యుద్ధము

ఎన్. టి. రామారావు, భానుమతి, అంజలీదేవి, జమున నటించిన

—పూర్ణా రిలీ

నేటినుండి

నెల్లూరు— —వివాయక

గుంటూరు— —రాధాకృష్ణా

విజయనగరం— —న్యూపూర్ణా



అహా, పక్కను చూస్తేనే నిద్ర వస్తుంది!

ఎందుకు రాదు? దానిమీద వేసిన దుప్పటి బోంబే డైయింగ్ వారి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెత్తని బ్యోకేల్ దుప్పటి. ఈ దుప్పట్లు ఏక రంగులో, చారలలో, వివిధ డిజైనులలో ఎంతో ఆకర్షణీయముగా ఉంటాయి. (ఇంత మంచి తువ్వాళ్లు కూడ ఉన్నాయి!) ఈ నాణ్యమైన బ్యోకేల్ దుప్పట్లు గల మీ పడక గది శోభను చూచి అందరూ మిమ్మల్ని మెచ్చుకొంటారు. వీటిని పరచుకొని పడుకొంటే మీకు యిట్టే నిద్రాదేవి ఒడిలో యిమిడి పోతారు! బ్యోకేల్ దుప్పట్లను నేడే కొనండి!

బోంబే డైయింగ్

BD 6258

డిస్ట్రిబ్యూటర్లు : మెస్సర్స్. కిషన్‌చంద్ చెల్లారామ్ (ఇండియా) ప్రై. లిమిటెడ్., 3/4 గోడౌన్ స్ట్రీట్, మద్రాసు—1.

ప్రత్యేక స్టాకిస్టులు : "ఆర్టెక్స్", జె. డి. హాస్పిటల్ రోడ్డు, ఆంధ్రా బ్యాంకు ఎదురుగ, విజయవాడ—2.



ఆంధ్ర: జోతి పిక్చర్స్ — నైజాం: ఉషా ఫిలిమ్స్ — డెక్: నవ రత్న ఫిలిమ్స్ — మైసూరు: శివశంకర ఫిలిమ్స్

Printed and Published for Nageswararao [illegible] Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3 Editor S. Sambhu Prasad Phone Vijayawada 5226 & 5667